


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి : 05 సంచిక : 122 పేజీలు : 8
శుక్రవారం10-10-2025 వెల : 5/-
హైదరాబాద్
ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక
HYDERABAD




## జీవో నెంబర్ 9పై
# హైకోర్టు స్టే



### - లోకల్ ఎన్నికలు జరిగేనా.?

-బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు,
హైకోర్టులో పిటిషన్లు దాఖలు
-రెండ్రోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు
-జీవో అమలును నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
-నిలిచిపోయిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9 పై హైకోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఇటీవల విడుదలైన నోటిఫికేషన్‌పై వివిధ పిటిషన్లు దాఖలయ్యాయి. పిటిషనర్లు తమ వాదనలో ప్రభుత్వ జీవో ద్వారా ఎన్నికల ప్రక్రియలో అన్యాయం జరుగుతోందని కొన్ని వర్గాలకు అనుకూలంగా మార్పులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అంశాలపై ప్రాథమిక విచారణ జరిపిన హైకోర్టు, జీవో నంబర్ 9( బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన) అమలుపై స్టే విధించింది. అంతే కాకుండా, గురువారం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి విడుదలైన నోటిఫికేషన్‌పై కూడా స్టే విధించింది హైకోర్టు. కోర్టు తన ఆదేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం నాలుగు వారాల వ్యవధిలో సమగ్ర కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించింది. ఆ తర్వాత ప్రభుత్వం సమర్పించిన కౌంటర్ పై అభ్యంతరాలు తెలియజేసేందుకు పిటిషనర్లకు రెండు వారాల సమయం ఇచ్చింది. ఇక తదుపరి విచారణ ఆరు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది. దీంతో ఈ ఎన్నికల నిర్వహణపై సందిగ్ధత నెలకొంది. హైకోర్టు తాత్కాలిక ఆదేశాల నేపథ్యంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై అస్పష్టత నెలకొంది. ఎన్నికల కమిషన్ అధికారులు కోర్టు ఆర్డర్ కాపీ అందిన తరువాత మాత్రమే తదుపరి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. దీంతో గ్రామ, మండల స్థాయిలో నిర్వహించాల్సిన ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. ఈ తీర్పుతో స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. కొందరు దీన్ని ప్రజాస్వామ్య పరిరక్షణగా చూస్తుండగా మరికొందరు ప్రభుత్వ విధానాలపై కోర్టు జోక్యాన్ని తప్పు పడుతున్నారు.

**అసలు ఏం జరిగింది.?**

తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు (బీసీ) సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసినదే జీవో నంబర్ 9. ఈ ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా బీసీ రిజర్వేషన్ల శాతాన్ని 42 శాతానికి పెంచడం జరిగింది. జీవో నంబర్ 9 ప్రధాన ఉద్దేశం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యాన్ని వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా పెంచడం. గతంలో 25 శాతంగా ఉన్న బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడం ద్వారా సామాజిక న్యాయాన్ని సమకూర్చాలని ప్రభుత్వం ఉద్దేశించింది. ఈ పెంచిన రిజర్వేషన్లు ఎస్సీ (15 శాతం), ఎస్టీ (10 శాతం) రిజర్వేషన్లతో కలిపితే మొత్తం రిజర్వేషన్ల శాతం 67 శాతానికి చేరుతోంది. వివాదానికి మూల కారణం ఇక్కడే ఉంది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం దేశంలో మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతాన్ని మించకూడదు. జీవో 9 కారణంగా ఈ పరిమితి దాటడంతో ఇది చట్ట విరుద్ధమని పేర్కొంటూ పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. జీవో 9 పై సుదీర్ఘంగా వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. బీసీ రిజర్వేషన్ల అమలుపై తాత్కాలికంగా స్టే విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ స్టే కారణంగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ, ముఖ్యంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు జరగాల్సిన నామినేషన్ల స్వీకరణ నిలిచిపోయింది.ప్రభుత్వం రిజర్వేషన్ల పెంపునకు సంబంధించిన శాస్త్రీయ ఆధారాలు ట్రిపుల్ టెస్ట్ నిబంధనలను పాటించడంలో సరిగా వ్యవహరించలేదనే

మిగతా 2లో




## దాడిపై సీజేఐ
## తొలి స్పందన

◆ రెండు రోజుల తర్వాత
స్పందించిన జస్టిస్ గవాయ్
◆ముగిసిపోయిన అధ్యాయంగా
అభవర్ణించిన సీజేఐ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)మధ్యప్రదేశ్ లోని ఖజురహోలో విష్ణుమూర్తి విగ్రహంపై కేసు విచారణ సందర్భంగా తాను అనని మాటల్ని సాకుగా చూపుతూ తనపై షూ విసిరిన లాయర్ వ్యవహారంపై సీజేఐ బీఆర్ గవాయ్ గురువారం తొలిసారి నోరువిప్పారు. తాజాగా సుప్రీంకోర్టులో తనపై లాయర్ రాకేష్ కిషోర్ దాడి చేయగానే స్పందించిన ఆయన, దీన్నో చిన్న విషయంగా తీసుకుని వాదనలు కొనసాగించాలని అక్కడే ఇతర లాయర్లకు సూచించారు. ఆ తర్వాత బార్ కౌన్సిల్ సదరు లాయర్ ను సస్పెండ్ చేసింది. గురువారం ఆ ఘటనపై తొలిసారి బహిరంగంగా మాట్లాడిన ఛీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అదో మర్చిపోవాల్సిన అధ్యాయమని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టులో మరో జడ్జి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ కూడా స్పందించారు. ఈ ఘటనపై తనకు స్వంత అభిప్రాయాలు ఉన్నాయన్నారు. ఆయన ఓ సీజే అని, ఇది జోక్ కాదన్నారు. ఈ ఘటన జరగగానే సీజేఐ స్పందిస్తూ ఇవన్నీ చూసి డిస్టర్బ్ కావొద్దని, తామూ డిస్టర్బ్ కాబోమని లాయర్లకు తెలిపారు.ఈ ఘటన తర్వాత ఢిల్లీ పోలీసులు సీజేఐపై షూ విసిరిన లాయర్ రాకేష్ కిషోర్ ను అదుపులోకి తీసుకున్నారు. మూడు గంటల పాటు ఆయన్ను విచారించారు. అయితే సుప్రీంకోర్టు రిజిస్ట్రీ ఆయనపై కేసు నమోదు చేసేందుకు ముందుకు రాకపోవడంతో పోలీసులు లాయర్ ను వదిలిపెట్టారు. ఆ తర్వాత బయటికి వచ్చిన

మిగతా 2లో



## రైతుకు లాభం, వినియోగదారుడికి మేలు

● వ్యవసాయ, అనుబంధ
రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి (ప్రశ్న న్యూస్)“రైతు పండించిన పంటకు సరైన ధర దక్కాలి, అదే సమయంలో ఆ పంటను కొనుగోలు చేసే వినియోగదారుడిపై అధిక భారం పడకూడదు. ఈ రెండింటినీ సమన్వయం చేయడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం” అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు ఈ దిశగా కలిసి పనిచేసి, రైతులు, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం సచివాలయంలో వ్యవసాయ, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి అచ్చెన్నాయుడు, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు.

**మార్కెట్ యార్డుల ఆధునికీకరణకు మాస్టర్ ప్లాన్**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 218 వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సమగ్రమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డుల పరిధిలోని ఖాళీ స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. “మార్కెట్ యార్డుల్లో కోల్డ్ చైన్ వ్యవస్థలు, అగ్రి ప్రాసెసింగ్ యూనిట్లు వంటివి ఏర్పాటు చేయాలి. దీనివల్ల పంట నిల్వ సామర్థ్యం పెరిగి, రైతులకు మెరుగైన ధర లభిస్తుంది” అని ఆయన పేర్కొన్నారు. రైతు బజార్లను పూర్తిస్థాయిలో ఆధునికీకరించాలని, పట్టణ ప్రాంతాల్లో

మిగతా 2లో

## ఆర్టీసీ ఛార్జీల పెంపుపై బీఆర్ఎస్ పోరుబాట

ప్రభుత్వానికి కేటీఆర్, హరీష్ అల్టిమేటం



2

## పార్టీ పరమైన రిజర్వేషన్లా.?
## న్యాయపోరాటం కొనసాగింపా.?



2

-స్థానిక ఎన్నికలపై రేవంత్ ప్లానేంటి.?

## ఐరాస భద్రతామండలిలో భారత్ స్థానం పొందాలి

-బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్



2

## హైకోర్టు ఆదేశాల మేరకే వ్యవహరిస్తాం

-ఉత్తర్వులపై స్పందించిన ఎలక్షన్ కమిషన్




2



## స్థానిక ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్

గెలిస్తేనే పలుకుబడి అన్న బండి సంజయ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సొంత పార్టీ నేతలకు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేయడంతో సమానమని, అంతకంటే

మిగతా 2లో

## వంద రోజుల్లో సమస్య పరిష్కరిస్తా

ఉప్పాడవాసులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీ



2

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
శుక్రవారం 10 అక్టోబర్2025

# జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే

వాదనలను పరిగణనలోకి తీసుకుంది హైకోర్టు. ఈ అంశంపై పూర్తి వివరణ, వాస్తవాలతో కూడిన కౌంటర్ అఫిడవిట్‌ను నాలుగు వారాలలోపు దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ కూడా రెండు వారాలకు వాయిదా పడింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపిస్తూ సమగ్ర కులగణన ద్వారా లభించిన డేటా ఆధారంగానే రిజర్వేషన్లు పెంచామని ఇది ప్రజా సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం అని సమర్థించుకున్నారు. అయితే ఇప్పుడు ఈ రిజర్వేషన్ల భవితవ్యం, తద్వారా స్థానిక ఎన్నికల నిర్వహణ పూర్తిగా న్యాయపరమైన అంశాల పరిష్కారం పైనే ఆధారపడి ఉంది.

# దాడిపై సీజేఐ తొలి స్పందన

అతను, తనతో దేవుడే ఈ దాడి చేయించాడన్నారు. సనాతన ధర్మ వ్యతిరేకులపై దేవుడి ఆదేశాల మేరకే తాను దాడి చేసినట్లు చెప్పుకొచ్చాడు. మరోవైపు సీజేఐ గవాయ్ పై జరిగిన దాడిపై దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పక్షాలు స్పందించాయి. ప్రధాని మోడీ సహా కీలక నేతలంతా ఈ దాడిని ఖండించారు. ప్రధాని మోడీ ఆ తర్వాత సీజేఐతో నేరుగా ఫోన్ చేసి మాట్లాడారు. ఆయనకు సంఘీభావం తెలిపారు. అయితే సీజే మాత్రం ఈ విషయాన్ని పెద్దది చేయకూడదని భావిస్తుండటంతో సదరు లాయర్ విషయంలో ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది.

# రైతుకు లాభం, వినియోగదారుడికి మేలు లక్ష్యం

అవసరమైన భూమిని అంచనా వేయాలని చెప్పారు. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలించాలని తెలిపారు. నిధుల సమీకరణ కోసం మార్కెట్ కమిటీలు, రైతు బజార్లను కలిపి ఒక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవల పత్తికొండలో టమాటో ధరలు పడిపోయిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అలాంటి పరిస్థితుల్లో పంటను నేరుగా రైతు బజార్లకు తరలించి ప్రజలకు అందుబాటు ధరలకు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు.

**రసాయనాలకు చెక్.. సేంద్రియ సాగుకు జై**

రసాయన ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వాడకంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. "ఎక్కువ యూరియా వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందనే అపోహతో రైతులు భూసారాన్ని దెబ్బతీస్తున్నారు. ఈ ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యం కూడా పాడవుతోంది. ఈ విధానానికి స్వస్తి పలకాలి" అని అన్నారు. 2026 ఖరీఫ్ నాటికి సేంద్రీయ సాగును గణనీయంగా పెంచేలా, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేలా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. భూసారాన్ని పెంచే పోషకాలపై దృష్టి సారించి, ప్రకృతి సేద్యం వల్ల కలిగే ఆర్థిక, ఆరోగ్య ప్రయోజనాలను రైతులకు వివరించాలని చెప్పారు. రైతులకు అన్ని రకాల సేవలు అందించేలా రైతు సేవా కేంద్రాలను పునర్వ్యవస్థీకరించాలని తెలిపారు.

**రబీకి పక్కా ప్రణాళిక.. ఎరువుల పంపిణీపై కఠిన వైఖరి**

రబీ సీజన్‌కు ఎరువుల కొరత లేకుండా చూడాలని, పంపిణీలో పారదర్శకత పాటించాలని సీఎం స్పష్టం చేశారు. అధికారులు రబీకి 23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ, "భూసార పరీక్షల నివేదికల ఆధారంగా రైతులకు ఎంత ఎరువు అవసరమో నిర్దేశించాలి. సాగు విస్తీర్ణాన్ని బట్టి సరఫరా జరగాలి. ఆధార్ ఆధారితంగానే యూరియా పంపిణీ చేసి, అక్రమ రవాణాను అరికట్టాలి. ప్రతి రైతు, కౌలు రైతుకు ఎంత యూరియా ఇచ్చారనే దానిపై పక్కా రికార్డులు నిర్వహించాలి" అని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది ధాన్యం సేకరణ లక్ష్యం గత ఏడాదితో పోలిస్తే 44 శాతం అధికంగా 51 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్దేశించినట్లు అధికారులు తెలపగా, రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు.

**ప్రత్యామ్నాయ పంటలు.. అనుబంధ రంగాలపై దృష్టి**

ఈ సమీక్షలో, ప్రధాని ప్రారంభించనున్న 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'పై కూడా చర్చించారు. ఈ పథకం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. సెరీకల్చర్ (పట్టు పరిశ్రమ) రంగంలో కర్ణాటకతో పోలిస్తే ఏపీ వెనుకబడి ఉండటంపై విశ్లేషణ చేయాలన్నారు. పట్టు ఉత్పత్తి యంత్రాలను ఎంఎస్‌ఎంఈల ద్వారా సబ్సిడీపై అందించాలని, ఈ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం కూడా తీసుకోవాలని చెప్పారు. ఉల్లి, టమాటో, మిర్చి వంటి పంటల విషయంలో ధరలు పడిపోకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో జీలుగు బెల్లం, వెదురు ఉత్పత్తులను అరకు కాఫీ తరహాలో ప్రోత్సహించాలని, పుట్టగొడుగుల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి వివిధ పంటల మద్దతు ధరల పోస్టర్‌ను ముఖ్యమంత్రి విడుదల చేశారు.

# పార్టీ పరమైన రిజర్వేషన్లా.? న్యాయపోరాటం కొనసాగింపా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాలు బీసీ రిజర్వేషన్ల చుట్టూ తిరుగుతున్నాయి. బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవో ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఇచ్చారు. నోటిఫికేషన్ కూడా గురువారం వచ్చింది. కానీ కోర్టు ఇచ్చిన స్టే కారణంగా రిజర్వేషన్లు చెల్లవు కాబట్టి ఎన్నికల ప్రక్రియ ఆగిపోయింది. కోర్టు ఆదేశాలను గౌరవిస్తామని ఎస్ఈసీ ప్రకటన చేసింది. ఇప్పుడు రేవంత్ ముందు స్థానిక ఎన్నికల నిర్వహణ విషయంలో రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి న్యాయపోరాటం కొనసాగించడం రెండు పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలను నిర్వహించేయడం.

**ఎన్నికలు జరపాలనుకుంటే పార్టీ పరమైన రిజరవేషన్లతో నిర్వహణ**

స్థానిక ఎన్నిక ఎన్నికలను రేవంత్ నిర్వహించాలనుకుంటున్నారా, వద్దనుకుంటున్నారా అన్నదానిపైనే తదుపరి ప్రభుత్వ వ్యూహం ఆధారపడి ఉంటుందని అనుకోవచ్చు. స్థానిక ఎన్నికలను నిర్వహించాలనుకుంటే గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ల జీవో ఆధారంగానే షెడ్యూల్ మార్చి నోటిఫికేషన్ జారీ చేస్తారు. అలా చేస్తే రాజకీయపరమైన విమర్శలు, బీసీలను మోసం చేశారన్న ఆరోపణలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే దీనికి పరిష్కారంగా న్యాయపరమైన వివాదాలు ఉన్నాయి కాబట్టి పార్టీ పరమైన రిజర్వేషన్లు ఇస్తున్నామని బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఇతర పార్టీలు అదే విధంగా రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసే అవకాశం ఉంది. అలా చేయడం వల్ల ఎదురుదాడి చేయవచ్చు.

**ఎన్నికలు వద్దనుకుంటే న్యాయపోరాటం**

ఒక వేళ స్థానిక ఎన్నికలు ఇప్పుడు అవసరం లేదని, అదో తలనొప్పని రేవంత్ రెడ్డి అనుకుంటే న్యాయపోరాటానికి మొగ్గు చూపే అవకాశం ఉంది. ప్రస్తుతం హైకోర్టు లో విచారణ జరగాలంటే నాలుగువారాలు పడుతుంది. అందుకే మంత్రి వాకిటి శ్రీహరి తాము సుప్రీంకోర్టుకు వెళ్తామని ప్రకటించారు. అలా వెళ్తే అక్కడ రిలీఫ్ వస్తుందని అనుకోవడానికి లేదు. ఎందుకంటే రిజర్వేషన్ల జీవోలో అన్ని సంక్లిష్టతలు ఉన్నాయి. న్యాయపోరాటం ఎంత కాలం సాగుతుందో చెప్పలేరు. అంత కాలం ఎన్నికలు నిర్వహించకుండా ఉండలేరు.

**ఎన్నికలు పెట్టకపోతే బ్యాక్ లాగ్‌లా ఉండిపోతాయి**

స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే బ్యాక్ లాగ్‌లా ఎప్పటికీ అలా ఉండిపోతాయి. ఎందుకంటే లోకల్ పోల్స్ కోసం గ్రామస్థాయి క్యాడర్ ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. గత పన్నెండేళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కు రాజకీయ పరమైన పదవులు లేవు. గ్రామాల్లో, మండలాల్లో అధికారం లేదు. ఇప్పుడు ఆ అదికారాన్ని కోరుకుంటున్నారు.

ఎలాగైనా ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావాలన్నా ఎన్నికలు నిర్వహించక తప్పని పరిస్థితి. ఎన్నికలను వాయిదా వేసుకుంటూ పోతే భారంగా మారతాయి కానీ ప్లస్ అయ్యే అవకాశాలు ఉండవు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి కూడా వీలైనంత త్వరగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తారని దానికి ప్లాన్ బీ అమలు చేస్తారని గట్టిగా నమ్ముతున్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారన్నది రెండు, మూడు రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# వంద రోజుల్లో సమస్య పరిష్కరిస్తా

కాకినాడ (ప్రశ్న న్యూస్)ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో ఉప్పాడ ప్రాంత మత్స్యకారులతో 'మాట-మంతి' కార్యక్రమం నిర్వహించారు. సముద్ర కాలుష్యం, తీర కోత, మత్స్యకారుల ఇబ్బందులు వంటి కీలక సమస్యలపై విస్తృత చర్చ జరిగింది. వేటకు వెళ్లి మృతి చెందిన 18 మత్స్యకారుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున బీమా చెక్కులు అందజేశారు. పారిశ్రామిక వ్యర్థాల వల్ల సముద్రకాలుష్యంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) ఆడిట్ చేపట్టాలని ఆదేశించారు. వారం రోజుల్లో నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. 100 రోజుల్లో సమస్యల పరిష్కారానికి మత్స్యకారులతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మత్స్యకారుల ప్రతినిధులు సముద్రంలో కలిసే పారిశ్రామిక వ్యర్థాల వల్ల చేపలు మరణిస్తున్నాయని, తమ జీవనోపాధి ప్రభావితమవుతోందని తెలిపారు. తీర కోత, మత్స్య సంబంధిత సహాయాలు, బీమా వ్యవస్థలలో లోపాలు వంటి అంశాలు చర్చకు వచ్చాయి. పవన్ కళ్యాణ్ మత్స్యకారుల ప్రతి సమస్యను శ్రద్ధగా విని, అధికారులతో నోట్ చేయించారు. "మీ సమస్యలు మా ప్రాధాన్యత. పరిశ్రమలు, మత్స్య శాఖ, పీసీబీ, ఎన్జీవోలు, మత్స్యకారులు అందరినీ భాగస్వాములను చేసి, 100 రోజుల్లో పరిష్కార మార్గాలు సూచిస్తాం" అని భరోసా ఇచ్చారు. పీసీబీ అధికారులు పారిశ్రామిక కాలుష్యంపై వెంటనే ఆడిట్ చేపట్టి, వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వేటకు వెళ్లి మరణించిన 18 మంది కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 90 లక్షలు చెక్కులు పంపిణీ చేశారు. ఉప్పాడ తీరప్రాంతంలో పారిశ్రామిక ప్రదేశాల వల్ల సముద్ర నీటి కలుష్యం పెరిగింది. చేపలు మరణించడం, మత్స్యకారుల ఆదాయం తగ్గడం వంటి సమస్యలు గత కొన్ని నెలలుగా కొనసాగుతున్నాయి.ప్రభుత్వం ఇప్పటికే ఈ సమస్యలపై కమిటీ ఏర్పాటు చేసింది. పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా కాకినాడకు చేరుకుని, భారీ బందోబస్తు మధ్య సమావేశం జరిగింది. కలెక్టరేట్ సమావేశం ముగిసిన తర్వాత, మత్స్యకారులు, స్థానిక నాయకులతో మరిన్ని చర్చలు జరిగాయి.

# ఆర్టీసీ ఛార్జీల పెంపుపై బీఆర్ఎస్ పోరుబాట

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)తెలంగాణలో ఆర్టీసీ ఛార్జీల పెంపును బీఆర్ఎస్ తీవ్రంగా తప్పుపట్టింది. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పేరుతో కుటుంబంపై పెను భారం మోపుతున్నారని, ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే కుట్ర జరుగుతోందని నేతలు ఆరోపించారు. ఛార్జీల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు బస్ భవన్ ముట్టడికి యత్నించారు. అయితే కీలక నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అయినప్పటికీ కేటీఆర్, హరీష్, సహా కొద్ది మంది నేతలు ఆర్టీసీ బస్‌లలో ప్రయాణించి బస్‌భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎండీని కలిసి వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ మార్గం నుంచి , మాజీ మంత్రి హరీష్‌రావు మెహదీపట్నం నుంచి , పద్మారావుగౌడ్ ఇంకో పక్క నుంచి బస్‌లు ఎక్కి బస్ భవన్‌కు చేరుకున్నారు. ఆయా ప్రాంతాల నుంచి టికెట్ తీసుకున్న నేతలు ప్రభుత్వం తీసుకున్న ఛార్జీల పెంపు నిర్ణయంతో ఒక్కో కుటుంబంపై నెలకు వెయ్యి రూపాయల వరకు భారం పడుతుందని అన్నారు. మహిళలకు ఉచితం అంటూనే మిగతా వారి నుంచి భారీగా వసూలు చేస్తున్నారని అన్నారు. ఇది సరికాదని ఆర్టీసీ నష్టాల్లో ఉంటే కచ్చితంగా దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అభిప్రాయపడ్డారు. దీనికి ప్రజలపై భారం వేయడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తామన్నారు.వివిధ ప్రాంతాల నుంచి బస్ భవన వద్దకు బీఆర్ఎస్ నేతలు చేరుకోవడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. ఆర్టీసీ కార్యాలయంలోకి వెళ్లేందుకు నేతలు యత్నించారు. అప్పటికే పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని నియంత్రించారు. నేతలతో అధికారులు చర్చించి కేవం నలుగురిని మాత్రమే ఎండీతో సమావేశమయ్యేందుకు అంగీకరించారు. దీనికి బీఆర్ఎస్‌నేతలు కూడా ఓకే చెప్పారు. పోలీసుల సూచన మేరకు కేటీఆర్, హరీష్‌రావు, పద్మారావు గౌడ్ ఎండీని కలిశారు. ఆర్టీసీ ఛార్జీల పెంపు, ప్రైవేటీకరణ ఆరోపణలు, ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన బకాయిలు ఇతర సమస్యలపై చర్చించారు. బస్‌భవన్‌లో ఆర్టీసీ ఎండీకి వినతి పత్రం ఇచ్చిన తర్వాత బీఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లారు. ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీని కోసం ఎంత దూరమైన వెళ్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే ఐదారుసార్లు బస్ ఛార్జీలు పెంచారని మండిపడ్డారు. ఓవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ప్రజలపై భారాన్ని మోపుతున్నారని అన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ స్థలాలను అమ్మకానికి పెడుతున్నారని మండిపడ్డారు. కొన్నింటిని తాకట్టు పెట్టి ప్రభుత్వాన్ని నడుపుతున్నారని అన్నారు. అన్ని విధాలుగా ఆర్టీసి పూర్తిగా నాశనం చేసి ప్రైవేటుపరం చేయాలని ప్లాన్ చేస్తున్నారని అన్నారు.

ఆర్టీసీ ఆస్తులు తాకట్టు పెడుతున్న ప్రభుత్వం కార్మికులకి కూడా మంచి చేయడం లేదన్నారు బీఆర్ఎస్ నేతలు. వారికి రావాల్సిన బకాయిలను ఇంత వరకు ఇవ్వలేదన్నారు. మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీకి ఇవ్వాల్సిన బకాయిలు కూడా చెల్లించడం లేదని మండిపడ్డారు. అటు ప్రజలు, ఇటు కార్మికులను కలుపుకొని వెళ్లి ఉద్యమిస్తామని వార్నింగ్ ఇచ్చారు.

# భారత ఆర్థిక వ్యవస్థపై ఐఎంఎఫ్ చీఫ్ క్రిస్టలినా కీలక వ్యాఖ్యలు

ప్రపంచ ఆర్థిక సమీకరణాలు మారుతున్న ప్రస్తుత తరుణంలో, భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ వృద్ధికి కీలక ఇంజిన్‌గా మారిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టలినా జార్జియేవా ప్రశంసించారు. ప్రపంచవ్యాప్తంగా వృద్ధి రేటు నెమ్మదిస్తున్నప్పటికీ, భారత్ మాత్రం స్థిరంగా దూసుకెళుతోందని ఆమె పేర్కొన్నారు.వచ్చే వారం వాషింగ్టన్‌లో ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ వార్షిక సమావేశాలు జరగనున్న నేపథ్యంలో జార్జియేవా ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రపంచవ్యాప్తంగా వృద్ధి సరళిలో మార్పులు వస్తున్నాయి. ముఖ్యంగా చైనా వృద్ధి క్రమంగా మందగిస్తుండగా, భారత్ ఒక కీలక వృద్ధి చోదక శక్తిగా అభివృద్ధి చెందుతోంది" అని ఆమె వివరించారు. కరోనాకు ముందు ప్రపంచ వృద్ధి రేటు 3.7 శాతంగా ఉండగా, ప్రస్తుతం మధ్యకాలికంగా అది 3 శాతం వద్దే కొనసాగుతుందని అంచనా వేశారు.అంతర్జాతీయంగా ఆర్థిక వ్యవస్థలు అనేక ఒడిదొడుకులను తట్టుకుని నిలబడ్డాయని చెబుతూనే, ఇంకా పూర్తిస్థాయిలో పరీక్షలు ఎదురుకాలేదని, కాబట్టి ఇప్పుడే ఊపిరి పీల్చుకోవడం తొందరపాటు అవుతుందని ఆమె హెచ్చరించారు.ఐఎంఎఫ్ మాత్రమే కాకుండా ఇతర ప్రముఖ ఆర్థిక సంస్థలు కూడా భారత్‌పై సానుకూల దృక్పథంతో ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు, 2026 ఆర్థిక సంవత్సరానికి గాను భారత వృద్ధి అంచనాను 6.3 శాతం నుంచి 6.5 శాతానికి పెంచింది. ఇదే బాటలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) కూడా 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాను 6.5 శాతం నుంచి 6.8 శాతానికి సవరించింది.గత వారం ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ, జీఎస్టీ వంటి నిర్మాణాత్మక సంస్కరణలు, బలమైన ప్రైవేట్ వినియోగం, స్థిర పెట్టుబడుల కారణంగానే ఈ వృద్ధి సాధ్యమవుతోందని తెలిపారు. 2025-26 మొదటి త్రైమాసికంలో భారత జీడీపీ 7.8 శాతం మేర బలమైన వృద్ధిని నమోదు చేసిందని ఆయన గుర్తు చేశారు. మంచి వర్షపాతంతో గ్రామీణ డిమాండ్ బలంగా ఉండగా, పట్టణ ప్రాంతాల్లో కూడా డిమాండ్ క్రమంగా పుంజుకుంటోందని ఆయన పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సొంత పార్టీ నేతలకు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేయడంతో సమానమని, అంతకంటే నీచమైన పని మరొకటి ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులతో ఈరోజు ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "నాకు ఎలాంటి గ్రూపులూ లేవు, బీజేపీయే నా గ్రూప్. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసమే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి" అని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు తమ సొంత గ్రామాల్లో, మండలాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే వారికి గౌరవం, పలుకుబడి ఉంటాయని తేల్చిచెప్పారు.

అభ్యర్థుల ఎంపికపై మాట్లాడుతూ, "గెలుపు అవకాశాలే ప్రామాణికంగా సర్వే నివేదికల ఆధారంగా రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను ప్రకటిస్తుంది. ఈ విషయంలో నా అభిప్రాయం మాత్రమే అంతిమం కాదు" అని స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, టిక్కెట్లు ఆశించే వారు నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి గురించి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వమే నిధులు అందిస్తోందని బండి సంజయ్ అన్నారు. "దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు నిధులిచ్చిన ఏకైక ఎంపీని నేనే. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు నయా పైసా ఇవ్వడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కేంద్ర నిధులను దారి మళ్లించి పల్లెలను నాశనం చేసింది" అని ఆయన ఆరోపించారు. అటువంటప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలకు ఏం ప్రయోజనం ఉంటుందని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రతి ఇంటికి మూడుసార్లు వెళ్లి ఓటు అభ్యర్థించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# ఐరాస భద్రతామండలిలో భారత్ స్థానం పొందాలి

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం దక్కాలన్న వాదనకు బ్రిటన్ నుంచి బలమైన మద్దతు లభించింది. ప్రపంచ వేదికపై భారత్ తన 'సరైన స్థానాన్ని' పొందాలని యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ గురువారం స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఢిల్లీలోని రాజ్‌భవన్‌లో సమావేశమైన అనంతరం ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సాధిస్తున్న అద్భుతమైన అభివృద్ధిని, అంతర్జాతీయ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించగల సామర్థ్యాన్ని స్టార్మర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "భద్రతా మండలిలో భారత్ తన హక్కుగా పొందాల్సిన స్థానాన్ని దక్కించుకోవడాన్ని మేము చూడాలనుకుంటున్నాం" అని ఆయన అన్నారు. భారత్ శాశ్వత సభ్యత్వానికి ఇప్పటికే అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, రష్యా వంటి దేశాలు మద్దతు తెలుపగా, ఇప్పుడు యూకే కూడా అదే బాటలో నిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

తన భారత పర్యటన ఉద్దేశాన్ని వివరిస్తూ, గత దశాబ్ద కాలంలోనే అతిపెద్ద వాణిజ్య ప్రతినిధి బృందంతో తాను ఇక్కడికి వచ్చినట్లు స్టార్మర్ తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య భాగస్వామ్యాన్ని రెట్టింపు చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. సాంకేతికత, ఆవిష్కరణల రంగాల్లో భారత్, యూకేలు ప్రపంచ నాయకులుగా కలిసి నిలుస్తున్నాయని చెప్పారు. ఈ పర్యటనలో భాగంగా యూకేలో బాలీవుడ్ చిత్రాల నిర్మాణానికి సంబంధించి ఒక ఒప్పందం కుదిరిందని కూడా ఆయన ప్రకటించారు. ఇదే సమయంలో, గాజాలో శాంతి ఒప్పందం మొదటి దశకు చేరుకోవడం పట్ల స్టార్మర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ఎంతో ఉపశమనం కలిగించే క్షణమని, ఈ శాంతి ప్రణాళిక పూర్తిస్థాయిలో అమలు కావడానికి యూకే మద్దతుగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# హైకోర్టు ఆదేశాల మేరకే వ్యవహరిస్తాం

## ఉత్తర్వులపై స్పందించిన ఎలక్షన్ కమిషన్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) దీనిపై అధికారికంగా స్పందించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నంబర్ 9 అమలుపై, ఈ రోజు విడుదలైన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను తాము పాటిస్తామని ఎస్ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘం కార్యదర్శి గురువారం ప్రెస్ నోట్ విడుదల చేశారు.

**ఎన్నికల సంఘం నిర్ణయం..**


తెలంగాణ హైకోర్టు నుంచి ఆర్డర్ కాపీ అందిన వెంటనే రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. హైకోర్టు ఈ అంశంపై తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. దీంతో ఆ గడువు ముగిసే వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండబోదని. సడలింపు లభించినట్టేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఎన్నికల కోడ్ అమలులో లేకపోవడం వల్ల ప్రభుత్వ కార్యకలాపాలు, అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాల అమలుపై ఉన్న నియంత్రణలు తాత్కాలికంగా తొలగిపోతాయి. ఈ వాయిదా కాలంలో రాజకీయ పార్టీలు కూడా తమ ప్రచార వ్యూహాలను తిరిగి సమీక్షించుకోవడానికి, అభ్యర్థుల ఎంపిక విషయంలో పునరాలోచన చేయడానికి అవకాశం లభించింది.

**ఆశావహుల్లో తీవ్ర నిరాశ..**

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ముఖ్యంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల నుంచి పోటీ చేయాలని ఆశించిన వేలాది మంది నాయకులు, కార్యకర్తలు ఈ తీర్పుతో తీవ్ర నిరుత్సాహానికి లోనయ్యారు. గురువారం ఉదయం మొదటి విడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కాగా నామినేషన్లు దాఖలు చేయడానికి అంతా సిద్ధమై ఉన్న ఆశావహులు ఈ కోర్టు స్టే తో షాక్‌కు గురయ్యారు. జిల్లాలలోని ఆయా పార్టీ కార్యాలయాల వద్ద నోటిఫికేషన్ సందడి కారణంగా నాయకులు మద్దతుదారులతో కోలాహలం నెలకొంది. అయితే హైకోర్టు తీర్పు వెలువడగానే ఆ సందడి ఒక్కసారిగా నిశ్శబ్దంగా మారిపోయింది. అభ్యర్థిత్వం ఖరారైన తమ పార్టీ నాయకులతో మాట్లాడి నామినేషన్ పత్రాలు సమర్పించాలని ఆసక్తిగా ఎదురుచూసిన వారంతా ఈ పరిణామంతో తమ తమ నివాసాలకు వెనుదిరగాల్సి వచ్చింది. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం తదుపరి ఎలాంటి న్యాయ పోరాటం చేస్తుందోననే ఉత్కంఠ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో నెలకొంది.

# .రామంతపూర్ ఏఈ మౌనికపై క్రమశిక్షణ

## చర్యలు తీసుకోవాలి: జర్నలిస్ట్ విజయేందర్ రెడ్డి


TO,
THE DEPUTY COMMISSIONER,
GHMC UPPAL CIRCLE-2,
TELANGANA STATE.

Respected Sir,

ఉప్పల్ (ప్రశ్న న్యూస్)రామంతపూర్ భగయత్ కాలనీ, వెంకట సాయి నగర్, సాయి కృష్ణ కాలనీలో బీరప్ప దేవాలయం వెనుక లైన్‌లో సాంక్షన్ అయిన బాక్స్ కల్వర్ట్ పనులు ఎందుకు ప్రారంభం కాలేదని జర్నలిస్ట్ విజయేందర్ రెడ్డి ప్రశ్నించగా, బాక్స్ కల్వర్ట్ మరోచోట వేస్తాం అని సర్కిల్-2 ఇంజనీరింగ్ విభాగం అధికారులు తెలిపారు.దీంతో జర్నలిస్ట్ విజయేందర్ రెడ్డి వెంటనే జీహెచ్‌ఎంసి సర్కిల్-2 ఉప కమిషనర్ రాజును కలిసి వివరాలు తెలియజేశారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన డిఈ నాగమణి, ఏఈ మౌనికను పిలిచి వివరణ కోరగా, ఆమె తప్పు సమాచారం ఇచ్చారు. ఆ లొకేషన్‌లో కల్వర్ట్ సాంక్షన్ కాలేదు. టెక్నికల్ రిపోర్ట్ ప్రైవేట్ వ్యక్తులతో చేయించుకున్నారు. మేము ఎలాంటి రిపోర్ట్ ఇవ్వలేదు, అని ఏఈ మౌనిక పేర్కొంది.

ఈ సందర్భంలో జర్నలిస్ట్ విజయేందర్ రెడ్డి తన మొబైల్ లో జీహెచ్‌ఎంసి ఉప కమిషనర్‌కు టెక్నికల్ రిపోర్ట్ చూపించారు. అదే సమయంలో పై అధికారులకు ఎందుకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు అని అడిగితే, ఏఈ మౌనిక మీరు ఎవరు నాను అడగడానికి? మా ఇష్టం వచ్చిన చోట మేము వేస్తాం. మాకు ఎక్కడ వేయాలో తెలుసు,అంటూ పై అధికారుల సమక్షంలో అవమానకరంగా ప్రవర్తించింది.జర్నలిస్ట్ విజయేందర్ రెడ్డి మనోభావాలను దెబ్బతీసే రీతిలో వ్యవహరించిన ఏఈ మౌనిక పై క్రమశిక్షణ చర్యలు తీసుకొని, విధుల నుంచి తొలగించాలని ఆయన జీహెచ్‌ఎంసి ఉప కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు.ఒక బాధ్యత గల జర్నలిస్టుతో ఇలా మాట్లాడితే సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. త్వరలో ఈ అంశంపై రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, జీహెచ్‌ఎంసి కమిషనర్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, లోకాయుక్త జడ్జి వద్ద ఫిర్యాదు చేయనున్నట్లు విజయేందర్ రెడ్డి తెలిపారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
శుక్రవారం 10 అక్టోబర్ 2025

## కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లేష్ కు చెల్లోజు రాజు ఘన స్వాగతం - సత్కారం



కరీంనగర్ (ప్రశ్న న్యూస్)స్వల్ప విరామం కోసం అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని గురువారం స్వదేశానికి చేరిన కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ను విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు ఘనంగా స్వాగతించారు.
చెల్లోజు రాజు ముందుగా మల్లేష్ ను శాలువాతో హృదయపూర్వకంగా సన్మానించి, "మీరు అమెరికాలో సంతరించుకున్న అనుభవాలు, జ్ఞానాన్ని ఇక్కడి యువత, సమాజాభివృద్ధికి ఉపయోగిస్తారని విశ్వసిస్తున్నాం. స్వదేశానికి తిరిగి రావడం మాకు సంతోషం కలిగించింది" అని అన్నారు.అనంతరం సత్తు మల్లేష్ చిరు ధరహాసాన్ని వ్యక్తం చేస్తూ "స్నేహితుల ఆతిథ్యం,సన్మానం నా హృదయాన్ని ఆనందపరిచింది. ఈ అనుబంధం మరింత బలపడాలని ఆశిస్తున్నాను" అని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ప్రముఖులు,పలు సంఘాల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు పాల్గొని హృదయస్పర్శక వాతావరణంలో మిత్రుని స్వాగతాన్ని ఘనంగా చేశారు. పూల మాలలు,శాలువాలు, ఉత్సాహభరిత అభినందనలతో కార్యక్రమం మరింత జ్ఞాపకార్థకంగా మారింది.

### ఎదురెదురు వాహనాలు ఢీ

**- ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు**





గూడూరు (ప్రశ్న న్యూస్)గూడూరు మండల పరిధిలోని కాంద్ర వెందోడు రోడ్డులో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. బాలాయపల్లి మండలం గొట్టిపాడు గ్రామానికి చెందిన జస్వంత్ అనే యువకుడు గూడూరులోని హెచ్ డి బి ఫైనాన్స్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో విధుల్లో భాగంగా గూడూరుకు బైక్ లో వస్తుండగా కాంద్ర నుండి వెందోడు వైపు బైక్ పై వెళ్తున్న మరో ఇద్దరు యువకులు అదుపుతప్పి ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో హెచ్ డి బి ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్న యువకుడు జస్వంత్ అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం గూడూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న గూడూరు రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లాలో రెండు జడ్పీటిసి, ఒక ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు

**జిల్లా కలెక్టర్ : హరిత**



వేములవాడ / సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లాలోజరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ దాఖలు ప్రక్రియలో భాగంగా వేములవాడ రూరల్, బోయినిపల్లి మండల జడ్పీటీసీ స్థానాలకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలు అయినట్లు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి హరిత తెలిపారు. అలాగే వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట ఎంపీటీసీ స్థానానికి కూడా ఒకే నామినేషన్ దాఖలైనట్లు ఆమె వెల్లడించారు. నామినేషన్ల పరిశీలన నిర్ణీత తేదీ ప్రకారం జరగనుందని,ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ హరిత తెలిపారు.

# మంథని పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శబరిమల మహా పాదయాత్ర ప్రారంభమైంది.



మంథని ( ప్రశ్న న్యూస్)మంథని పట్టణంలోని అయ్యప్ప దేవాలయం నుండి బుధవారం రోజున అయ్యప్ప మాల ధరించి . ఇరుముడి భద్రయ్య గురుస్వామితో కట్టించుకొని ఈ ఐదుగురు అయ్యప్ప స్వాములు స్వామి మాలలతో, భక్తిశ్రద్ధలతో ఇరుముడి ఎత్తుకొని బయలుదేరినారు. ఇంతకుముందు మహా పాదయాత్ర చేసిన గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, ఆ స్వాముల కుటుంబ సభ్యులు అందరూ ఘనంగా సాగనంపారు భక్తులు స్వామి శరణం అయ్యప్ప నినాదాలతో ఆలయ పరిసరాలను మార్మోగించారు, అనంతరం ఈ యాత్ర మంథని అయ్యప్ప దేవాలయం నుండి ఈ మహా పాదయాత్ర ప్రారంభం కావడం ఒక విశేషం ఉంది ఆలయము నిర్మించినప్పటి నుండి ఇప్పటివరకు మహా పాదయాత్ర ఆగలేదని అయ్యప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు వడ్నాల శ్రీనివాస్ కొనియాడారు అంటే ఈ ఆలయం ఎంత శక్తివంతమైందో ప్రజలందరూ గమనించాలని వారు కోరినారు శివయ్య గురుస్వామి మాట్లాడుతూ ఈ యాత్ర 50 రోజులపాటు సుమారు 1500 కిలోమీటర్లు శబరిమల దర్శనం అయ్యేంతవరకు ఈ యాత్ర కొనసాగుతుందని గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి విజయకుమార్ ప్రధాన కార్యదర్శి నూకల శంకర్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు మల్కరామారావు, మండల సత్యనారాయణ రెడ్డి, కొంతం రమేష్. జేజి బాబు, జక్కుల చందు, కరక కొండల్ రెడ్డి, తదితర ఆలయ కమిటీ సభ్యులందరూ వారిని సాధారంగా సాగనంపారు .

# సేవా దాతృత్వానికి చిరునామాగా "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్"

**నిర్విఘ్నంగా గత 1630 రోజులుగా కొనసాగుతున్న ట్రస్ట్ అన్నదాన సేవలు**

**ట్రస్ట్ నిరంతర సేవలకు సహకరిస్తున్న దాతలకు,ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు : డాక్టర్ మధు మహేష్**





వేములవాడ (ప్రశ్న న్యూస్)భక్తి,దాతృత్వం కలిసిన చోట మనసు నిండుతుంది అనే మాటను సాక్షాత్కరించేలా "మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు" గత 1629 రోజులుగా దాతల సహకారంతో నిరంతరంగా పేద, అన్నార్థులకు అన్నదాన సేవలను కొనసాగిస్తోంది.సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, భీమేశ్వర ఆలయం వద్ద భక్తులకు,పేదలకు సత్కార భోజనం ఏర్పాటు చేశారు.గురువారం అన్నదాతలుగా నేరేడుకొమ్మ మంగమ్మ కుటుంబ సభ్యులు, నూక సంతోష్ కుమార్%-%మౌనిక దంపతులు పాల్గొన్నారు.
శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు%-%స్నేహాలత దంపతులు, ప్రతాప స్వప్న%-%సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్%-%జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ%-%సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ%-%బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, వారి కుమారులు, కోడళ్లు ప్రజ్ఞ%-%శరత్చంద్ర, శిరీష%-%సాయిచంద్ర, శర్వాణి%-%రవిచంద్ర దంపతులు,చిన్నారులు శ్రీహర్ష,సాయికృష్ణ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ మాట్లాడుతూ అన్నార్థులకు ఒక్కపూట అయినా భోజనం అందించాలనే ధ్యేయంతో దాతృత్వం చూపదలచిన దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని,ట్రస్ట్ నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సేవల్లో భాగస్వామ్యమైన దాతలకు, సహకరిస్తున్న ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.
ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వొద్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు,సగ్గు రాహుల్,పిన్నింటి హనుమాండ్లు,నేరేడుకొమ్మ సత్యనారాయణ,నేరేడుకొమ్మ ప్రదీప్,గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
"అన్నదాత సుఖీభవ" అంటూ కార్యక్రమం భక్తి సేవా వాతావరణంలో కొనసాగింది.



# అపర సంజీవి 108

మేడ్చల్ ( ప్రశ్న న్యూస్ )అపర సంజీవిగా మేడ్చల్ జిల్లాలో 108 అంబులెన్స్ సేవలందిస్తోందని 108 మేనేజర్ భూమా నాగేందర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారిని సకాలంలో ఆసుపత్రికి తరలించడం, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని, ప్రసవ వేదన అనుభవిస్తున్న వారికి తగిన సహాయ సహకారాలు అందిస్తూ అపర సంజీవ పేరు తెచ్చుకుంటుందన్నారు. ఐదు నెలల కాలంలో జిల్లాలో ఉన్న 23 అంబులెన్సులు అందించిన సేవలు ఇలా ఉన్నాయని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న 16, 979 కి 108 సిబ్బంది సేవలు అందించారని తెలిపారు. అలాగే 1419 మంది గర్భిణీలు, 3169 ట్రామా బాధితులు, 1154 గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారికి, 1378 మంది శ్వాసకోశ బాధితులకు సేవలందించారు. అంతేకాకుండా 4870 మంది ప్రాణాలు కాపాడగలిగారు. 8 మంది గర్భిణీలకు అంబులెన్సులో ప్రసవం చేయ గా మరో 7 ఏడు మందికి ఘటన స్థలంలోనే ప్రసవం చేసి, తల్లి బిడ్డలను కాపాడారు. ఉన్నతంగా సేవలందించి ప్రజాభిమానాన్ని చూరగొనడం సంతోషంగా ఉందని 108 మేనేజర్ భూమా నాగేందర్ తెలిపారు.

# కలెక్టరేట్ ముందు ఆశా వర్కర్ల ధర్నా





మేడ్చల్ ( ప్రశ్న న్యూస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఏ.హేమలత అధ్యక్షతన ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణన్ మాట్లాడుతూ చిగురుమామిడి మండలం ఆశ వర్కర్స్నును సబ్ సెంటర్ ఓపి డ్యూటీలు చేయాలని మండల అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఓపి డ్యూటీలు బాధ్యత ఎం ఎల్ హెచ్ పి, డాక్టర్లు ఏఎన్ఎం ,సూపర్వైజర్ లదని తెలిపారు.ఆశ వర్కర్స్ ఫీల్డ్ వర్క్ లో ఉండాలని ఫీల్డ్ వర్క్ లో ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కమిషనర్, డి ఎం హెచ్ ఓ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు.సబ్ సెంటర్ ఓపిలో రిజిస్టర్ చూస్తే అంత ఆశ వర్కర్స్ రాస్తున్నారని రూల్ ప్రకారం ఏఎన్ఎం, డాక్టర్స్ ఓపి రిజిస్టర్ చేయాలని ఇక నుండి ఓపి డ్యూటీలు చేయకూడదని తీర్మానం చేశామన్నారు. ఏ ఎన్ సి టార్గెట్ కోసం ఫేక్ రిపోర్ట్ రాసి ఇవ్వండి అని ఆధార్ కార్డు,మొబైల్ నెంబర్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బలవంతం వేధింపులు గురి చేస్తున్నారని ఆరోపించారు.ఫేక్ రిపోర్ట్ రాస్తే ఆశ వర్కర్స్ ను ప్రజలు తిడుతున్నారని. నాయకుల అయితే డైరెక్టుగా జిల్లా అధికారాలకు పిర్యాదులు చేస్తున్నారని తెలిపారు.
ఈ ( ఏఎన్ సి) గర్భవతుల నమోదు బాధ్యత ఏఎన్ఎం దని డాక్టర్స్,సూపర్వైజర్ లు ఫీల్డ్ లో తిరగాలని తెలిపారు. ఎ ఎన్ సి గర్భవతుల నమోదు అనేది అందరికి వర్తిస్తుందని ఆశ వర్కర్స్ ఫేక్ లేకుండా ఏఎన్ సి చేస్తామని తెలిపారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం రేవతి కళ్యాణి మాట్లాడుతూ స్పూటం టెస్టులు టీబీ పేసెంట్స్ గుర్తించి మోటివేట్ చేస్తూ పీహెచ్ సి కి పంపించాలని.కానీ ఆశ వర్కర్స్ స్పుటం డబ్బాలు లో ఉంచిపించి ఆ డబ్బాలు పీహెచ్ సి కి మోసుకుపోవాలని అధికారులు వేధింపులకి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ డబ్బాలు మోయట్టం వల్ల అంటువ్యాధులు ఆశ వర్కర్స్ వస్తాయని.వేరే పీహెచ్ సి లో స్క్రీనింగ్ టెస్టులు ఉంటే ఇక్కడ అలా ఎందుకు చేయటం లేదని అలాగే ఎన్ సి డి ప్రోగ్రాంలో పేసెంట్స్ గుర్తింపు ఆశ వర్కర్స్ వద్ద ఉన్న,వాటిని పెద్ద బుక్స్ లో రాయాలని వేదింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు.ఈ పెద్ద బుక్ లో ఏఎన్ఎం రాయాల ని.ఇలాంటి సమస్యలు ఆశ వర్కర్స్ లను నిత్యం వేధింపులు గురిచేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని,వెంటనే జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ స్పందించి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు కోమలత,రాధా, జయ వసంత ,యాదమ్మ,కవిత, అనిత , సబియా తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన బస్సు చార్జీలను తగ్గించాలని డిమాండ్



మేడ్చల్ (ప్రశ్న న్యూస్)కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్ ఛార్జీలకు నిరసనగా మేడ్చల్ బస్ డిపో ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా చేశారు. అంతకుముందు మేడ్చల్ మార్కెట్ నుండి ర్యాలీగా వస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న 6 గ్యారంటీలను అమలు చేయడం లేదని షాపులలో, ప్రజలకు కర పత్రాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. మేడ్చల్ ఆర్టీసీ డిపో ముందు బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన బస్సు చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నిపకల సమయంలో 6 గ్యారంటీ పథకాలు ఇస్తానని చెప్పి అధికారంలోకి రాగానే మాట మరిచారని ఆరోపించారు ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలకు తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, బిఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, మేడ్చల్ సొసైటీ చైర్మన్ రణదీప్ రెడ్డి, పార్టీ నాయకులు మెట్టు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రాజు, సుదర్శన్, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల 42 శాతం రిజర్వేషన్ల నోటిఫికేషన్ పై హైకోర్టు "స్టే"

**- బీసీ వర్గాల్లో నిరాశ**

**- బీసీ సాధికారత సంఘం ఉమ్మడి జిల్లాధ్యక్షులు : పొలాస నరేందర్**



వేములవాడ (ప్రశ్న న్యూస్)స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడంతో బీసీ వర్గాల్లో నిరాశ వ్యాప్తి చెందింది.గురువారం ఉదయం నోటిఫికేషన్ వెలువడిన తర్వాత, సాయంత్రం హైకోర్టు స్టే ప్రకటనతో బీసీలు నిరుత్సాహపడ్డారని బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సుప్రీం కోర్టును ఆశ్రయించి, ఎన్నికలు యధావిధిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
గురువారం 09 అక్టోబర్2025

# తెలంగాణ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు. రజిత.

### జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ఎక్లాస్పూర్ విద్యార్థిని.



మంథని ( ప్రశ్న న్యూస్)మంథని మండల పరిధిలోని 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ఎక్లాపూర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని నారమళ్ళ రజిత పేద కుటుంబంలో పుట్టి రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు తల్లిదండ్రులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు రజితను ప్రోత్సహించి తయారుచేసిన పిడి రవికి కృతజ్ఞతలు తెలిపారు ఎన్నికైనట్లు పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతి తెలియజేశారు.46, 48, %ఖస్త్ర% ల అమ్మాయిల విభాగంలో రజిత ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి పోటీలలో బంగారు బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో 10, 11, 12వ తేదీలలో హనుమకొండ లో జరిగే అటువంటి పోటీల్లో పాల్గొనుటకు అర్హత సాధించిందని పాఠశాల పిడి డాక్టర్. రవిదొమ్మటి తెలియజేశారు.రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పాల్గొంటున్న సందర్భంగా పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసి చైర్మన్ అభినందించారు

## ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నీ సన్మానించిన గ్రీన్ అంబాసిడర్లు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) గ్రీన్ అంబాసిడర్ల సమస్యలపై అసెంబ్లీలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లు సూచించిన కొన్ని అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించారు. ఆయన సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం పరిష్కార దిశగా ముందుగా జీతాలను విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రీన్ అంబాసిడర్లు వారి సమస్యలను అసెంబ్లీలో వినిపించడంతో స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.

### జడ్పీటిసి సిపిఎం పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

### ప్రజల మద్దతు కోరిన గురిజాల శ్రీధర్



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో జెడ్పిటిసి నామినేషన్ దాఖలు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది.
సిపిఐ(ఎం) పార్టీ తరపున జెడ్పిటిసి అభ్యర్థిగా గురిజాల శ్రీధర్ నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కార్మిక వర్గం తరపున నేను ప్రజా పోరాటాల మధ్య నిలిచిన అభ్యర్థిని. మండలంలోని శ్రామిక వర్గం,బీడీ కార్మిక మహిళలు,రైతులు,యువత, పేద ప్రజలు సుత్తి%–%కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి సిపిఐ(ఎం) పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను" అని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు రామంచ అశోక్,సిఐటియు నాయకులు ఆకుల భూమయ్య, పార్టీ కార్యకర్తలు, కార్మిక సంఘ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### వైరా పట్టణంలో మహానేత మాన్యవర్ కాన్షీరాం 19వ వర్ధంతి ఘనంగా నిర్వహణ.



తల్లాడ, అక్టోబర్ 9 (ప్రశ్నన్యూస్) : భారత దేశంలోని సామాజిక సమానత్వ ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన మహానేత మాన్యవర్ కాన్షీరాం ,19వ వర్ధంతి సందర్భంగా వైరా పట్టణంలో ఘనంగా నివాళులర్పించుట జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా స్వేరో ఉపాధ్యక్షులు ఇనుపనూరి వెంకటేష్ స్వేరో, తగరం శ్రీకాంత్ స్వేరో, గండగల పాడు నాయకులు రవి, రవీందర్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ మాన్యవర్ కాన్షీరాం, వెనుకబడిన వర్గాల స్వాభిమానానికి మార్గదర్శకులు. ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రతి స్వేరో సమాజాన్ని సమానత్వ దిశగా నడిపించాలి" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సామాజిక న్యాయం, విద్య, స్వాభిమానమే ఆయన కల అని పాల్గొన్న స్వేరో నాయకులు పేర్కొన్నారు. మాన్యవర్ చూపిన మార్గమే స్వేరోల దీపథి సమానత్వ సమాజమే ఆయన కల.

# "119 డివిజన్లో"2'కోట్ల అభివృద్ధి పనులపై గురి: తిరుపతి

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో మౌలిక సమస్యల పై ప్రజలు నానారకాలుగా నరకయాతన అనుభవిస్తున్నారు.ఈ నేపథ్యంలో గత కొన్ని రోజుల క్రితం స్థానిక భాజపా సీనియర్ నేత ఏనుగుల తిరుపతి ఆహ్వానం మేరకు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ డివిజన్ని సందర్శించిన విషయం విదితమే!కానీ ఆయన కాలనీలు,బస్తీలు పర్యటించినప్పుడు స్థానిక ప్రజలు వారి సమస్యలు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.ఈటెల యుద్ధప్రాతిపదికన సంబంధిత అధికారులతో చర్చించి, వీలైనంత త్వరగా మౌలిక సమస్యలు పరిష్కరించాలని సూచించారు.ఈ క్రమంలో స్థానిక బిజెపి నేత ఏనుగుల తిరుపతి నిన్న గురువారం జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ ఎం డి శ్రీ అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కి సంబంధించి 2:05 కోట్ల రూపాయల డ్రైనేజీ, మంచినీటి సరఫరాకి సంబంధించిన పనుల ప్రతిపాదనలు పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ లేఖ ద్వారా అందజేశారు. డివిజన్ పరిధిలో పెండింగ్లో ఉన్న పనులను మంజూరు చేయించడం జరిగింది.ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తలెత్తకుండా సహకరిస్తూ నిధులు మంజూరుకి ఆమోదం తెలిపిన ఎం డి అశోక్ రెడ్డికి,అలాగే ప్రత్యేక చొరవ



తీసుకుని నిధులు మంజూరు చేయించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ సత్యమూర్తి,కాసుఅశోక్, రమేష్,అరుణ్,రాజు,మల్లేష్ ,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.టి.ఐ దరఖాస్తు లను వేగవంతం గా పరిష్కరించినందుకు జిల్లా కి దక్కిన అవార్డు

### రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ శర్మ చేతులమీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) సమాచార హక్కు చట్టం వారోత్సవాలు గురువారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయిఈ నేపథ్యంలో... బెస్ట్ పెర్ఫార్మెన్స్ డిస్ట్రిక్ట్, బెస్ట్ %ూ×ూ%,బెస్ట్ డిపార్ట్మెంట్ ఇన్ డిస్పోజల్ ఆఫ్ ఆర్టిఐ కేసెస్ మొదలగు ఏడు విభాగాల్లో పురస్కారాలను ప్రధానం చేశారు
ఈ క్రమం లో..గవర్నర్ విష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లా ద్వితీయ అవార్డు ను అందుకున్నారు ఆర్ టి ఐ దరఖాస్తు లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.పెండింగ్ లేకుండ వ్యవహరిస్తున్నందుకు గానుబెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిక్ట్ గా మెదక్ జిల్లా ఎంపిక అయిన సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ అవార్డు ను తీసుకున్నారు మెదక్ జిల్లా కి వివిధ అంశాల్లో అనేక అవార్డు లు వస్తున్నందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దిశా నిర్దేశం లో వివిధ శాఖల అధికారులు గా పని




చేయడం గర్వం గా ఉందని అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపారుఎప్పటికప్పుడు ఆర్ టి ఐ దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని. పౌరులు అడిగిన సమాచారాన్ని గడువు లోపల ఇస్తున్నారా. లేదా అని కలెక్టర్ రివ్యూ చేసేవారని. ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

# భద్రతా పైపల్యంతో ఆలయంలోకి నాగశిలలు





శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)ముక్కంటి ఆలయంలోకి నాగశిలలు మహద్వారం వరకు తీసుకొచ్చిన తమిళనాడు భక్తులు మరోసారి వెలుగు చూసిన భద్రతా వైఫల్యం శ్రీకాళహస్తీశ్వరాలయంలోకి భక్తులు నాగశిలలను తీసుకురావ డంతో కలకలం రేగింది.ఆలయ భద్రతా వ్యవస్థ వైఫల్యంపై మరోసారి చర్చ జరిగింది. తమిళనాడుకు చెందిన ఇద్దరు భక్తులు రాతితో చేసిన రెండు నాగశిలలను ఒకటో గేటులో భద్రతావ్యవస్థ తనిఖీలను తప్పించుకుని ఆలయంలోకి ప్రవేశించారు అంతే కాకుండా రూ.750 మండపంలో ఈ నాగశిలలను పెట్టి 11.40 గంటల ప్రాంతంలో సర్పదోష నివారణ పూజకూడా చేశారు.ఆ తర్వాత మహద్వారం వద్ద ఆలయంలోకి ప్రవేశించే క్రమంలో హెూంగార్డులు గుర్తించి నాగశిలలను స్వాధీనం చేసుకున్నారు. ఒకటో గేటు,రాహుకేతు పూజా మండపాల వద్ద భద్రతా వ్యవస్థ వైఫల్యంపై ఆలయ అధికారులు ఉలిక్కిపడ్డారు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆలయ భద్రతా వ్యవస్థను
పటిష్టం చేశారు.కానీ ఇటీవల సిబ్బందిని మళ్లీ నిర్ల క్ష్యపు నీడలు ఆవహిస్తున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ హయాంలో నాలుగేళ్ల క్రితం ముక్కంటి ఆలయ భద్రతా వైఫల్యం కారణంగా గుర్తుతెలియని భక్తులు శివలింగం,నంది ప్రతిమలను ఆలయంలోపల అనధికారికంగా ప్రతిష్ఠించారు.దీనిపై విచారించి శివలింగం,నంది ప్రతిమలను ఆలయంలోకి తీసుకొచ్చిన తమిళనాడు భక్తులపై అప్పట్లో కేసు నమోదుచేశారు.రెండేళ్ల క్రితం 8వతరగతి విద్యార్థి రాత్రి ఆలయంలో ఉండగానే.భద్రతాధికారులు తాళం వేశారు. రాత్రంతా ఆ విద్యార్థి ఆలయంలో సంచరించడమే కాకుండా భద్రతా సిబ్బందికి చిక్కకుండా దర్గాగామూడవ గోపురం వద్ద ప్రహరీ దిగి వెళ్లిపోయారు.

# ప్రజల సేవలో వైద్య సిబ్బంది నిబద్ధతతో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ : హరిత బోయినిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం. హరిత గురువారం బోయినిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని, సిబ్బంది రోగుల పట్ల మరింత బాధ్యతగా వ్యవహరించాలని ఆమె ఆదేశించారు.ఈ సందర్భంగా
ఆసుపత్రిలోని విభాగాలు, వార్డులు,ఫార్మసీ,ల్యాబ్ తదితరాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్లు, మందుల నిల్వలు,రోగుల వివరాలను పరిశీలించి వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రతిరోజూ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య, వారికి అందించే సేవలపై కలెక్టర్ స్థానిక వైద్య అధికారి డాక్టర్ కార్తీక్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు సమయానికి వైద్యం



అందించడంతో పాటు శుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.
అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ
"ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రతి రోగికి సమయానికి సేవ అందించాలి. దవాఖానాల్లో ప్రసవాలు సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలి," అని తెలిపారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
శుక్రవారం 10 అక్టోబర్2025

## ఎడిటోరియల్

# ఉసురు తీస్తున్న ఊపిరి



కాలుష్య నివారణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణ యోగ్యంకాని విధా నాలు, ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను జటిలం చేస్తున్నారు.ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది.దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు అనేక వ్యాధులకు గురవ్తుతున్నారు. మరెం దరో దీర్ఘకాలిక వ్యాధులబారినపడి మంచానికే పరిమి తమై కృంగికృశించి అసువ్లులు బాస్తున్నారు. కాలుష్య మేఘాలు అంతకంతకు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. ప్రధానంగా దేశంలోని అనేక నగరాల్లో పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతున్నది.ఒక్క వాయు కాలుష్యమేకాదు నీటి కాలుష్యం కూడా పరిస్థితిని పతా నంచునకు తీసుకుపోతున్నది. రోజురోజుకు గ్రామాల నుండి నగరాలకు వలస వచ్చేవారు ఎక్కువ కావడంతో పాటు సమస్య మరింతజటిలంగా మారుతున్నది. మురికి వాడల నిర్మూలనకు దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చించి ఎంత ప్రయత్నం చేస్తున్నా ఎక్కడికక్కడ ఎప్పటి కప్పుడు కొత్తవి పుట్టుకొస్తున్నాయి. ప్రధానంగా పీల్చేగాలిలో ప్రమాదకరమైన దుమ్ముకణాలు పెచ్చరిల్లుతుండటంతో ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. భారతదేశానికి సంబంధించినంతవరకు దేశంలోని ఆరు మెట్రోనగరాలు ఢిల్లీ,కోల్‌కతా,చెన్నై,ముంబాయి,బెంగళూరు, హైదరాబాద్ లో జరిపిన సర్వేల్లో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. ముఖ్యంగా ఢిల్లీ పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది.ఢిల్లీ పరిసరప్రాంతాల్లో ఉన్నకొందరు రైతులు తమ పంటవ్యర్థాలను దగ్ధం చేయడం పెనుశాపంగా పరి ణమిస్తున్నది. దీనిని అడ్డుకునేందుకు పాలకులు నిషేధం విధించి, భారీగా జరిమానాలతోపాటు జైలు శిక్ష కూడా విధించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఏమాత్రం తగ్గకపోగా ప్రస్తుతం రైతులు చేస్తున్న ఆందోళనలో దీనిని తొలగించాలనే డిమాండ్ కూడా ఒకటిగా మా రింది. అనేక నగరాల్లో నీటి,గాలి నాణ్యత వాతావరణంలో మార్పులు, అటవీ విస్తీర్ణం, చెత్తనిర్వహణ తదితర అంశాలపై జరిపిన అధ్యయనంలో వాయుకాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు తూట్లుపొడుస్తుందనే విషయం బయటపడింది.హైదరాబాద్ నగరంలో నీటి,వాయుకాలుష్యంతోపాటు నిర్మాణ రంగంవల్ల పీల్చే గాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు వెలుగుచూసింది.హైదరాబాద్‌నగర శివారుల్లో పరిశ్రమలు గాలిలో వదులుతున్న కాలుష్యానికి అడ్డూఅదుపులేకుండా పోతున్నది. అలాగే నీటి కాలుష్యం దేశవ్యాప్తంగా కూడా ఆందోళనకరంగా తయారవుతున్నది. దేశంలో సగానికి పైగా చెరువ్లులు, జలాశయాల్లో ఉన్న నీరు తాగడానికి పనికిరాకుండాపోయాయి. ఒకనాడు తాగునీరు అందించిన కొన్ని నీటివనరులు ఇప్పుడు పూర్తిస్థాయిలో కాలుష్యకారకంగా మారి వెదజల్లుతున్న దుర్వాసనలు చుట్టుపక్కల ప్రాంతాల వారికి తీవ్రంగా ఇబ్బంది కలిగిస్తున్నాయి.నగరాల రోడ్లపై నడుస్తున్న వాహనాలు వెదజల్లుతున్న కాలుష్యం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయ త్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. 1989 నాటి మోటారు వాహనాల చట్టం రూల్‌నెం.5 ప్రకారంనిర్ధారిత ప్రమాణాలకు మించి పొగవదిలితే జరిమానా విధించాలి. అప్పటికీ అదుపుకాకపోతే ఏకంగా వాహనాన్ని స్వాధీనం చేసుకోవాలి. పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదు కుమించి పొగలు వదులుతున్న ఏ వాహనం అయినా ఈ చట్టపరిధిలోకి వస్తుంది. ఈ చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తూ ప్రస్తుతం తెలుగురాష్ట్రాల వరకు పరిశీలించినా సగానికిపైగా వాహనాలు రోడ్లపై తిరిగే అవకాశం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1993లో మొదటి సారిగా వాహనకాలుష్య నియంత్రణ కోసం కాలుష్య నియంత్రణ మండలిని (పిసిబి)ని ఏర్పాటు చేశారు. అప్పటి నుండి అధికారుల మీద అధికారులను నియ మిస్తూ నిబంధనలను రూపొందిస్తూనే ఉన్నారు.మార్పులు చేర్పులు చేస్తూ నిబంధనలను అతిక్రమించిన వారిపై జరిమానాతో పాటు జైలుశిక్ష విధిస్తామని హెచ్చరించారు. అయినా ఎలాంటి ఫలితాలు రాలేదు.ఎన్ని చట్టాలు తెచ్చినాఅవన్నీ దాదాపు కాగితాలకే పరిమితమవ్తు న్నాయి. ప్రయోగాలు విఫలమవుతున్నాయే తప్ప ఫలితాలు రావడం లేదు. ఫలితంగా వాతావరణం కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, దుమ్ముధూళి పెరిగిపోతున్నది. వాహనాల సంఖ్య పెరిగే కొద్దీ పర్యావరణం అంతగా కలుషితమైపోతున్నది. పెట్రోలులో జరుగుతున్న కల్తీ సమస్యను మరింతగా పెంచుతుందనే చెప్పొచ్చు.గతంలో పర్యావరణ శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో భారత్ దాదాపు వంద దేశాల కంటే అట్టడుగున ఉన్నట్లు బయటపడింది.

అంతేకాదు భారత్ వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా ఐదు రెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేక వ్యాధులకు కారణమవ్తున్నా యనే విషయం బయటపడింది. ప్రత్యేకించి భావితరం బాలబాలికల బతుకుదీపాలను కాలుష్యం ఛిదిమేస్తుంద నేది ఆందోళన కలిగించే అంశం.

ఐదేళ్లలోపు బాలబాలికల్లో దాదాపు పదిహేను శాతం శ్వాస సంబంధిత వ్యాధులతో చికిత్సపొందుతూ ఆస్పత్రుల్లోనే కన్నుమూస్తున్నారు. వాయుకాలుష్యం నుంచి మంచి కొలెస్ట్రాల్ చెడు కొల టస్ట్రాల్‌గా మారడం గుండెజబ్బులకు, పక్షవాతానికి, ఊపిరి తిత్తుల కేన్సర్‌కుమూలం అవుతుందని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కాలుష్య తీవ్రతను పాలకులు ఇప్పటి కైనా గుర్తించి నివారణకు ఆచరణ యోగ్యమైన విధానాలను ప్రకటించి త్రికరణశుద్ధిగా అమలుకు ప్రయత్నం చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు పెద్దఎత్తున కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మతాంతర సంభాషణ: మత సామరస్యానికి ఒక మార్గం

నేటి వేగంగా మారుతున్న ప్రపంచంలో, మత వైవిధ్యం మన జీవితాల్లో సహజమైన భాగం. వివిధ మతాలను అనుసరించే వ్యక్తులను చూడండి- హిందూ మతం, ఇస్లాం, క్రైస్తవ మతం, బౌద్ధమతం, సిక్కు మతం, జైనమతం, యూదు మతం మరియు ఇతర మతాలుబీ ప్రతి దాని స్వంత నమ్మకాలు, ఆచారాలు మరియు సంప్రదాయాలు ఉన్నాయి. ఈ మతాలు ఉపరితలంపై భిన్నంగా ఉన్నప్పటికీ, అవి తరచుగా శాంతి, ప్రేమ, దయ మరియు ఇతరుల పట్ల గౌరవం వంటి సాధారణ విలువలను పంచుకుంటాయి. అయితే, అపార్థాలు, జ్ఞానం లేకపోవడం మరియు కొన్నిసార్లు రాజకీయాల కారణంగా, మతం సంఘర్షణకు కారణం కావచ్చు. ఇక్కడే మతాల మధ్య సంభాషణ చాలా ముఖ్యమైనది. ఇది మనం ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి మరియు శాంతియుతంగా కలిసి జీవించడానికి సహాయపడుతుంది. మతాల మధ్య సంభాషణ అంటే వివిధ మతాల ప్రజల మధ్య బహిరంగ మరియు గౌరవప్రదమైన సంభాషణ. ఇది వాదించడం లేదా ఒక మతం మరొక మతం కంటే మెరుగైనదని నిరూపించడానికి ప్రయత్నించడం గురించి కాదు. బదులుగా, ఇది వినడం, నేర్చుకోవడం మరియు అర్థం చేసుకోవడం గురించి. పరస్పర గౌరవాన్ని సృష్టించడం దీని ఉద్దేశ్యం, ద్వేషాన్ని తగ్గించండి మరియు ప్రతి ఒక్కరూ సురక్షితంగా మరియు విలువైనదిగా భావించే సమాజాన్ని నిర్మించండి. మతపరమైన విభేదాలు కొన్నిసార్లు అపనమ్మకం, ద్వేషం మరియు హింసకు దారితీశాయి. మతపరమైన అల్లర్లు, సామాజిక ఉద్రిక్తతలు లేదా ద్వేషపూరిత ప్రసంగాల గురించి మనం తరచుగా వింటుంటాము, వీటిలో చాలా వరకు ఇతర మతాల గురించి తప్పుడు ఆలోచనలపై ఆధారపడి ఉంటాయి. ఇతర విశ్వాసాల గురించి ప్రజలకు తెలియనప్పుడు, తప్పుడు సమాచారాన్ని నమ్మడం లేదా ద్వేషం ద్వారా ప్రభావితమవడం సులభం అవుతుంది: మతాల మధ్య సంభాషణ అపోహల గోడలను బద్దలు కొట్టడానికి, సమాజాలలో స్నేహాన్ని నిర్మించడానికి, ఒకరి నమ్మకాలు మరియు విలువలను అర్థం చేసుకోవడానికి, విద్య, పర్యావరణం మరియు సామాజిక న్యాయం వంటి సాధారణ లక్ష్యాలపై కలిసి పనిచేయడానికి సహాయపడుతుంది. ఇటువంటి ప్రయత్నాలు శాంతి మరియు ఐక్యతను ప్రోత్సహిస్తాయి మరియు అజ్ఞానం లేదా భయం వల్ల కలిగే హింసను నివారిస్తాయి. మతాల మధ్య సంభాషణ యొక్క ముఖ్య ప్రయోజనాల్లో ఒకటి అన్ని మతాలకు అనేక సారూప్య బోధనలు ఉన్నాయని కనుగొనడం. చాలా మతాలు శాంతి మరియు అహింస, కరుణ మరియు దాతృత్వం, సత్యం మరియు నిజాయితీ, పెద్దల పట్ల గౌరవం, పేదల పట్ల శ్రద్ధ, క్షమ మరియు వినయం గురించి మాట్లాడుతాయి. ఉదాహరణకు, హిందూ మతం వసుధైవ కుటుంబకం గురించి మాట్లాడుతుంది - ప్రపంచం మొత్తం ఒకే కుటుంబం, ఇస్లాం రహ్మా (కరుణ) మరియు సలాం (శాంతి) గురించి నొక్కి చెబుతుంది, క్రైస్తవ మతం నిన్ను నువ్వు ప్రేమించుకున్నట్లుగా నీ పొరుగువాడిని బోధిస్తుంది, బౌద్ధమతం అహింసా (అహింస) మరియు బుద్ధిని ప్రోత్సహిస్తుంది, సిక్కు మతం సర్బత్ ద భలా గురించి మాట్లాడుతుంది - అందరి శ్రేయస్సు, జైన మతం అపరిగ్రహ (అనుబంధం లేనిది) మరియు ప్రశాంతమైన జీవనంపై దృష్టి పెడుతుంది. మతపరమైన అలైన్లలో ప్రజలు ఒకరితో ఒకరు మాట్లాడుకున్నప్పుడు, వారు ఒకప్పుడు అనుకున్నంత భిన్నంగా లేరని వారు తరచుగా గ్రహిస్తారు. ఇది ఉమ్మడి మానవత్వ భావాన్ని నిర్మిస్తుంది, ఇది మత సామరస్యానికి పునాది. మతాల మధ్య సంభాషణను ప్రోత్సహించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. పాఠశాలలు మరియు కళాశాలలు విద్యార్థులకు వివిధ మతాల గురించి గౌరవప్రదంగా మరియు వాస్తవికంగా బోధించాలి.

యువ మనసులు అన్ని విశ్వాసాల అందం గురించి నేర్చుకుంటూ పెరిగినప్పుడు, వారు ఇతరులను ద్వేషించే అవకాశం తక్కువగా ఉంటుంది. వివిధ మతాల ప్రజలను కలిగి ఉన్న పండుగలు, సెమినార్లు లేదా వర్క్‌షాప్‌లను నిర్వహించడం అవగాహనను పెంపొందించడానికి సహాయపడుతుంది. ఒకరి పండుగలను ఒకరు కలిసి జరుపుకోవడం ఆనందం మరియు స్నేహాన్ని పెంపొందిస్తుంది. దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాలు మరియు ఇతర ప్రార్థనా స్థలాల నాయకులు గొప్ప ప్రభావాన్ని చూపుతారు. వారు కలిసి వచ్చి ఐక్యత గురించి మాట్లాడినప్పుడు, ప్రజలు వింటారు. వారు తమ అనుచరులను సహనం మరియు శాంతి వైపు నడిపించగలరు. ద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి బదులుగా, మీడియా సామరస్యం మరియు సహకారం యొక్క కథలను హైలైట్ చేయగలదు. సినిమాలు, కథనాలు మరియు సోషల్ మీడియా ఐక్యత యొక్క శక్తిని మరియు ఉమ్మడి విలువలను చూపించగలవు. యువత సమాజ భవిష్యత్తు. విద్యార్థులు మరియు యువజన సంఘాల కోసం ప్రత్యేక సంభాషణా సమావేశాలు లేదా సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు దీర్ఘకాలిక బంధాలను సృష్టించగలవు. వివిధ మతాల ప్రజలు కలిసి పనిచేసినప్పుడు వారు తమ తేడాలను మరచిపోతారు. ఇతరులకు సేవ చేయడం అన్ని మతాలు పంచుకునే విలువ. భారతదేశం అనేక మతపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, మత సామరస్యం యొక్క అనేక కథలను అందిస్తుంది. ఉదాహరణకు: కేరళలో, హిందువులు, ముస్లింలు మరియు క్రైస్తవులు తరచుగా ఒకరి పండుగలలో ఒకరు పాల్గొంటారు. పంజాబ్‌లో, ముస్లింలు మరియు సిక్కులు కలిసి మసీదులు మరియు గురుద్వారాలను పునరుద్ధరించారు. ఈద్ లేదా దీపావళి సమయంలో, వివిధ వర్గాల ప్రజలు తరచుగా స్వీట్లు మరియు శు భాకాంక్షలు పంచుకుంటారు. హింసను అరికట్టడానికి వివిధ విశ్వాసాలకు చెందిన మత పెద్దలు శాంతి ప్రదర్శనలలో కలిసి వచ్చారు. మతాల మధ్య సంభాషణను ప్రోత్సహించడం ఎల్లప్పుడూ సులభం కాదు. సమాజంలో ఇప్పటికీ చాలా అజ్ఞానం, పక్షపాతం మరియు అనుమానం ప్రబలంగా ఉన్నాయి. రాజకీయ అజెండాలు కొన్నిసార్లు ప్రజలను విభజించడానికి మతాన్ని దుర్వినియోగం చేస్తాయి. ఇతర మతాలతో మాట్లాడటం అంటే వారి స్వంత విశ్వాసాన్ని బలహీనపరుస్తుందని కొంతమంది భయపడుతున్నారు. అయితే, సంభాషణ అంటే ప్రతిదానితోనూ ఏకీభవించడం కాదు. మనం విభేదించినప్పుడు కూడా ఒకరినొకరు గౌరవించుకోవడం. బలమైన విశ్వాసం అంటే ఇతరుల గురించి తెలుసుకోవడానికి భయపడదు. నిజానికి, నిజమైన మతం బహిరంగత, వినయం మరియు కరుణను బోధిస్తుంది. మతాంతర సంభాషణ అనేది కేవలం మతం గురించి మాత్రమే కాదు. ప్రతి ఒక్కరూ గౌరవించబడుతున్నారని మరియు చేర్చబడ్డారని భావించే శాంతియుత ప్రపంచాన్ని సృష్టించడం గురించి ఇది. భయం మరియు ద్వేషాన్ని అధిగమించడానికి ఇది ఒక శక్తివంతమైన మార్గం. విభిన్న విశ్వాసాల ప్రజలు ఒకరి నుండి ఒకరు మాట్లాడుకున్నప్పుడు, విన్నప్పుడు మరియు నేర్చుకున్నప్పుడు, వారు సామరస్యం యొక్క విత్తనాలను నాటుతారు. ఈ విత్తనాలు శాంతి మరియు ఐక్యత యొక్క బలమైన వృక్షాలుగా పెరుగుతాయి. భారతదేశం వంటి వైవిధ్యభరితమైన దేశంలో మరియు మరింతగా అనుసంధానించబడిన ప్రపంచంలో, మతాంతర సంభాషణ అనేది ఒక ఎంపిక కాదు - ఇది ఒక అవసరం. మనమందరం శాంతి రాయబారులుగా, ఒకేసారి సంభాషణగా మారదాం.

**"శాంతిని బలవంతంగా ఉంచలేముబీ దానిని అర్థం చేసుకోవడం ద్వారా మాత్రమే సాధించవచ్చు : ఆల్బర్ట్ ఐన్స్టీన్**

# విదేశాలకు తరలిపోతున్న ఎర్రచందనం



చట్టాలు ఎన్నిచేసినా, వాటిని అమలు చేసేందుకు ఎంత మంది అధికారులను నియమించినా అక్రమాలను అడ్డుకోవడంలో విఫలమవుతున్నారనే విమర్శలు అంతకంతకు పెరుగుతున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ శేషాచలం అడవుల్లో మాత్రమే లభ్యమయ్యే అపూర్వ వృక్షసంపద ఎర్ర చందనాన్ని కాపాడుకోలేకపోతున్నాం.ఈ అటవీ సంప దను కాపాడేందుకు పాలకులు తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం సరిపోవడం లేదు. పక్కాప్రణాళిక ప్రకారం ఎర్రచందనం వృక్షాలను తెగనరికి వివిధ ప్రాంతాలకు అంచలంచెలుగా చేరవేసి విదేశాలకు తరలిస్తున్నారు.అడ్డువచ్చిన అటవీ అధికారులపై దాడులు చేయడమేకాదు చంపడానికి కూడా వెనుకాడటం లేదు. ఇందులో కొందరు పెద్దల పాత్ర ఉండటం వల్లనే అధికారులు సమర్థవం తంగా అడ్డుకోలేకపోతున్నారనే ఆరోపణలు ఎంతోకాలంగా వినిపిస్తున్నాయి.గతంలో కొందరు రాజకీయ నాయకుల పేర్లు కూడా ఈ ఎర్రచందనం అక్రమ రవాణాలో చోటు చేసుకున్నాయి. పోలీసు,అటవీశాఖ అధికారులు చేస్తున్న దాడుల్లో కేవలం డబ్బుకు ఆశపడి ఈచెట్లను నరికేందుకు వచ్చే కూలీలు మాత్రమే దొరుకుతున్నారు తప్ప వెనుక ఉన్న సూత్రధారులు పట్టుబడటం లేదు. అయితే ఈ అక్రమరవాణాకు ఎప్పటికప్పుడు మార్గాలను, వ్యూహాలను మార్చుకుంటున్నట్లు సమాచారం. ఢిల్లీలో దాదాపు యాభై లక్షల రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న పోలీసుల దర్యాప్తు బృందం ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని ఆయన ఇచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్‌కు ఆది వారం చేరుకున్నది.ఈ వ్యాపారంలో హైదరాబాద్‌కు చెందిన కొందరు వ్యక్తులు కూడా ఉన్నట్లు దర్యాప్తులో వారి దృష్టికి వచ్చినట్లు చెప్తున్నారు.అంతర్జాతీయ స్మగ్లింగ్ ముఠాలతో పట్టుబడిన వ్యక్తికి సంబంధాలున్నట్లు దర్యాప్తులో బయటపడింది. ఎర్రచందనం రానురాను అత్యంత విలువైన అటవీసంపదగా మారిపోయింది.అరు దైన ఈ వృక్షాలు నెల్లూరు,కడప,చిత్తూరు సరిహద్దుల్లోని వెలిగొండలు, శేషాచలం అడవ్లుల్లో మాత్రమే పెరుగుతాయి.అక్కడే ఎందుకు పెరుగుతాయి? మిగిలిన ప్రాంతాల్లో అంత నాణ్యత కలిగిన ఎర్రచందనం పెరగకపోవడానికి కారణాలు ఏమిటో కొన్ని వందల సంవత్సరాలుగా వృక్ష శాస్త్రవేత్తలకే అంతుబట్టడం లేదు.రెండుశతాబ్దాల క్రితమే బ్రిటిష్‌శాస్త్రవేత్తలు ఎర్రచందనం చెట్లను వివిధ ప్రాంతా లకు చివరకు ఇంగ్లాడ్‌కుకూడా తీసుకువెళ్లి పరీక్షలు జరిపి పెంచేందుకు చేసినప్రయత్నాలు ఫలించలేదు. అంతేకాదు అసలు ఈ చెట్లకు ఎందుకు ఇంత విలువఉందో ఇప్పటికీ అంతుబట్టని విషయంగానే చెప్తారు. అన్నింటికంటే ముఖ్యంగా చైనా, జపాన్ దేశాల్లో వీటికి అత్యంత విలువ ఉంది. అణుఇంధనం తయారీలోనూ, శృంగారసామర్థ్యం పెంచే మందుల్లోనూ వీటిని ఉపయోగి స్తున్నారని ఊహిస్తున్నారు.కానీ ఆ దేశాలు తాము ఎందు కు వీటిని అత్యంత ధరలు చెల్లించి కొంటున్నారో నేటికీ చెప్పడం లేదు.

1973లో అరుదైన వృక్షజాతి జాబితాలో (కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్‌ఇన్ ఎన్‌డేంజర్డ్‌స్పైసీస్) లోకి చేర్చారు. దీనివల్ల ఎర్రచందందుంగలు అప్పటి నుంచి అంతర్జాతీయ వాణిజ్య దిగుమతులపై నిషేధంఅమలులోకి వచ్చింది.

ఈ వృక్షాలను రక్షించుకునేందుకు ప్రయత్నాలు ఆరంభమయ్యాయి.అయితే కోట్లాది రూపాయల ఆదా యం వస్తుండటంతో స్మగ్లర్లు ఈ ఎర్రచందం దుంగలను అక్రమంగా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటూనే ఉన్నారు. సముద్ర మార్గం ద్వారా దేశసరిహద్దు దాటించేం దుకు ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలు అనుసరిస్తూనే ఉన్నారు.కొంతకాలం వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ ఎగుమతుల అనుమతి పొంది తరలించారు.

చెన్నై,ముంబా యి, కొచ్చిన్, ముంద్రా రేవుల నుంచి సరుకురవాణా ఓడల ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. రోడ్డు మార్గం ద్వారా కూడా అక్రమ రవాణా సాగుతూనే ఉంది.ఢిల్లీ,చండీగఢ్‌లోని గోదాముల్లో దాచిన సరుకును అదును చూసి నేపాల్‌కు తరలిస్తున్నారు. అక్కడి నుంచి చైనాకు రవాణా చేయడం సులువ్లు అవ్తుతుంది.మణిపూర్,మిజో రం రాష్ట్రాలు ఈ అక్రమ రవాణాకు కేంద్రంగామారాయి. చట్టాల్లో ఉన్న లోపాలను కూడా స్మగ్లర్లకు ఉపయోగప డుతున్నాయి.ఫలితంగా వారిపై పెట్టిన కేసుల్లో అధిక శాతం న్యాయస్థానాల్లో నిరూపణ కాకపోవడంతో వీగిపో తున్నాయి.అంతర్జాతీయ బయోడైవర్‌సిటీ సంస్థ అంచనా ప్రకారం ఒక టన్ను ఎర్రచందనానికి దాదాపు పది, పన్నెండు కోట్ల రూపాయలకుపైగా ధర పలుకుతుందనేది అంచనా.ఐదారు చెట్లు అయితే పది కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని చెప్తున్నారు. మనదేశంలోని ఓడరేవ్లుల ప్రాంతాలకు చేర్చుకోగలిగితే టన్నుకు 80 లక్షల రూపా యలు చెల్లిస్తున్నట్లు చెప్తున్నారు.అందుకే వీటిని స్మగ్లింగ్ చేసేందుకు కొందరు మాఫీయాలుగా ఏర్పడి మరికొందరు రాజకీయనాయకుల అండదండలతో ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇలాంటి అపూర్వమైన ఎర్రచందనం వృక్షసంపద ఏ దేశంలో ఉన్నా దేశాభివృద్ధికి, ప్రతిష్టకు ఎంతగానో ఉపయోగపడేవి.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
శుక్రవారం 10 అక్టోబర్2025

# 60కోట్లు చెల్లిస్తేనే.. స్టార్ కపుల్ ఆర్థిక మోసం కేసులో ట్విస్టు!



60కోట్లు చెల్లిస్తేనే.. స్టార్ కపుల్ ఆర్థిక మోసం కేసులో ట్విస్టు! శిల్పాశెట్టి- రాజ్ కుంద్రా జంట ఇటీవల కోర్టు కేసుల కారణంగా నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లోకొస్తున్న సంగతి తెలిసిందే.శిల్పాశెట్టి- రాజ్ కుంద్రా జంట ఇటీవల కోర్టు కేసుల కారణంగా నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లోకొస్తున్న సంగతి తెలిసిందే. సెలబ్రిటీ కపుల్ మోసాలు, ఆర్థిక నేరాలపై విచారణ జరుపుతున్న అధికారులు రోజుకో కొత్త నిజాన్ని బయటపెడుతున్నారు. దీపక్ కొఠారి అనే వ్యాపారిని దాదాపు రూ. 60 కోట్ల మేర ముంచిన కేసులో ప్రస్తుతం దర్యాప్తు సాగుతోంది. ఇప్పటికే ఈ జంటపై లుకౌట్ నోటీస్ జారీ అయింది. ఈ సర్క్యులర్ కారణంగా ముందస్తుగా ప్లాన్ చేసిన వెకేషన్ షెడ్యూళ్లను కూడా క్యాన్సిల్ చేయాల్సి వచ్చింది.ఇటీవల తాము విదేశీ విహారయాత్ర కోసం ముందే కొనుక్కున్న టికెట్లను చూపించి కోర్టులో వాదనలు వినిపించగా, ఆర్థిక మోసం కేసు విచారణ పూర్తి కాకుండా విదేశాలకు వెళ్లేందుకు అనుమతించేది లేదని కోర్టు తీర్పు వెలువరించింది. తదుపరి వాయిదా విచారణలో ఈ దంపతులకు కోర్టు ఒక ఆప్షన్ కూడా కల్పించింది. ఒకవేళ విదేశాలకు విహారయాత్రకు వెళ్లాలని అనుకుంటే రూ.60 కోట్ల డిపాజిట్ చేయాలని బాంబే హైకోర్టు తీర్పు వెలువరించింది.ముంబై పోలీసుల ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) ప్రస్తుతం ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. లోటస్ క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న దీపక్ కొఠారి .. కుంద్రాతో కలిసి వ్యాపారం చేయాలని నిర్ణయించుకోగా అతడి వ్యాపారాల్లో భాగస్వామిగా మారాడు. అప్పు రూపంలో డబ్బు ఇవ్వడమే గాక భాగస్వామ్య ఒప్పందాలు ఉన్నాయి. కానీ అతడి డబ్బును దుర్వినియోగం చేసినట్టు పోలీసులు కనుగొన్నారు. దీని తర్వాత శిల్పా శెట్టి, కుంద్రా సహా మరొక సహచరుడిపై భారత శిక్షాస్మృతిలోని సెక్షన్లు 403 (నిజాయితీగా ఆస్తి దుర్వినియోగం), 406 (నేరపూరిత నమ్మక ద్రోహం), 34 (సాధారణ ఉద్దేశ్యం) కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసారు.

# షాట్ ముందు 60 పుషప్స్.. నెక్స్ట్ లెవెల్ డెడికేషన్

సిని ఇండస్ట్రీలో ఉన్న వాళ్లకు ఎలాంటి ఒత్తిడి ఉండదు. వారు లైఫ్ లో భలే ఎంజాయ్ చేస్తారు. వారికి నచ్చినట్టు ఉంటారు అని ఎన్నెన్నో అనుకుంటూ ఉంటారు.: సిని ఇండస్ట్రీలో ఉన్న వాళ్లకు ఎలాంటి ఒత్తిడి ఉండదు. వారు లైఫ్ లో భలే ఎంజాయ్ చేస్తారు. వారికి నచ్చినట్టు ఉంటారు అని ఎన్నెన్నో అనుకుంటూ ఉంటారు. కానీ వాళ్లకుండే కష్టాలు వారికే ఉంటాయి. ఇండస్ట్రీలో ఉండటం అంతా ఆషామాషీ వ్యవహారం కాదు. దానికోసం ఎన్నో త్యాగాలు చేయాల్సి ఉంటుంది. నచ్చిన ఫుడ్ కడుపునిండా తినే కనీస వెసులుబాటు కూడా ఉండదు నటీనటులకు. ఓజిలో ఆడియన్స్ ను మెప్పించిన శ్రియారెడ్డి నటీనటులు అందరూ ఎక్కువగా దీన్ని ఓ ప్రాబ్లమ్ లాగా చూస్తే కొందరు మాత్రం అది తమ బాధ్యత అనేలాగా ప్రవర్తిస్తూ సరైన ఫిట్‌నెస్ ను మెయిన్‌టెయిన్ చేస్తూ ఆడియన్స్ ను ఆశ్చర్యపరచడమే కాకుండా వారిని ఆకట్టుకుంటూ ఉంటారు. అలాంటి వారిలో నటి శ్రియా రెడ్డి కూడా



ఒకరు. తన అద్భుతమైన యాక్టింగ్ తో రీసెంట్ గా ఓజి సినిమాతో ప్రేక్షకులను మెప్పించారు శ్రియా. నిర్మాత! ఫిట్‌నెస్ విషయంలో శ్రియాకు పవన్ నుంచి ప్రశంసలు సలార్, ఓజి సినిమాల్లోని తన నటనకు ఆడియన్స్ నుంచి మంచి పేరు, గుర్తింపును తెచ్చుకున్న శ్రియా రెడ్డి డెడికేషన్ తెలిస్తే ఎవరైనా షాకవ్వాల్సిందే. శ్రియా మంచి ఫిట్‌నెస్ ఫ్రీక్. శ్రియా రెడ్డి ఫిట్‌నెస్ గురించి రీసెంట్ గా పవన్ కళ్యాణ్ సైతం ప్రశంసించిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో శ్రియా తన గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించారు. 60కోట్లు చెల్లిస్తేనే.. స్టార్ కపుల్ ఆర్థిక మోసం కేసులో ట్విస్టు! ఆ కాన్ఫిడెన్స్ లోపలి నుంచే రావాలి షాట్ కు వెళ్లే ముందు తానెప్పుడూ కొంత టైమ్ తీసుకుంటానని, ఆ టైమ్ లో రన్నింగ్ చేయడం, చిన్న చిన్న వర్కవుట్స్ చేసి, ఆ తర్వాత షాట్ కు వెళ్తానని, సలార్ షూటింగ్ చేస్తున్నప్పుడు కూడా షాట్ కు వెళ్లే ముందు ప్రతీసారి 50- 60 పుషప్స్ చేసి షాట్ కు వెళ్లేదాన్నని, అలా చేయడం వల్ల తనకు కొత్త ఎనర్జీ వచ్చినట్టు అనిపించడంతో పాటూ ఆ క్యారెక్టర్ లో తాను పర్ఫెక్ట్ గా కనిపిస్తున్నాననే ఫీలింగ్ వచ్చేదని శ్రియా చెప్పుకొచ్చారు. ఖాన్సార్ లో తాను చాలా మంది మగవాళ్ల మధ్య నిలబడాల్సి వచ్చినప్పుడు తాను పవర్‌ఫుల్ గా కనిపించాలంటే, లోపల నుంచే కాన్ఫిడెన్స్ రావాలని, అలాంటి వాటికి తాను చేసిన పుషప్స్ ఎంతో ఉపయోగపడ్డాయని ఆమె చెప్పారు.

# దర్శక, నిర్మాత నోటి దురుసుతోనే జాన్వీ కపూర్



దర్శక, నిర్మాత నోటి దురుసుతోనే జాన్వీ కపూర్ ఎగ్జిట్? కరణ్ జోహార్ %దోస్తానా2%-%ని ఏ మూహూర్తాన మొదలు పెట్టాడో గానీ! ఆది నుంచి అవాంతరాలు ఎదుర్కోంటన్న సంగతి తెలిసిందే. : కరణ్ జోహార్ %-%దోస్తానా2%-%ని ఏ మూహూర్తాన మొదలు పెట్టాడో గానీ! ఆది నుంచి అవాంతరాలు ఎదుర్కోంటన్న సంగతి తెలిసిందే. ముందుగా హీరోగా ఎంపిక చేసిన కార్తీక్ ఆర్యన్ పై కొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించి? అతడితో వివాదం కారణంగా అర్దంతరంగా తొలగించడం ఎంత సంలచమైందో తెలిసిందే. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేని కార్తీక్ ని అలా తొలగించడంతో కరణ్ పై నెటి జనులు తీవ్రంగా మండిపడ్డారు. అటుపై ఆ స్థానాన్ని విక్రాంత్ మాస్సేతో భర్తీ చేసారు. అనంతరం కొన్ని రోజులకు హీరోయిన్ గా ఎంపికైన జాన్వీ కపూర్ కూడా ప్రాజెక్ట్ నుంచి మధ్యలోనే బయటకు వచ్చేసింది. %ఖూశ్రీంశీ =ఝుం% - వ్యాపారం కోసమే ఇండస్ట్రీలో ఉన్నాను.. అగ్ర నిర్మాత! కరణ్ తో జాన్వీ ఢీ: ఇప్పుడా స్థానంలో మరో హీరోయిన్ నటిస్తోంది. తెలుగు నటి శ్రీలీలను ఎంపికచేసినట్లు ప్రచారంలో ఉంది. అయితే జాన్వీ ఏ కారణంగా బయటకు వచ్చింది? అన్నది మాత్రం ఇంత వరకూ తెరపైకి రాలేదు. డేట్ల సర్దుబాటు విష యంలోనే మరో సినిమాతో క్లాష్ రావడంతో బయటకు వచ్చిందన్నది ప్రాథమికంగా జరిగిన ప్రచారం. కానీ దీని వెనుక అసలు కారణం మరోటి ఉందని తాజాగా బాలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఆ సినిమా షూటింగ్ సమయంలో జాన్వీపై కరణ్ నోరు జారడంతోనే ప్రతిగా జాన్వీ కూడా ధీటుగా బధులిచ్చే ఎగ్జిట్ అయిందన్నది తాజా సమాచారం.

# డ్రీమ్ గర్ల్ హేమమాలిని నటవారసురాలేమైంది?



ఈషా డియోల్ పరిచయం అవసరం లేదు. బాలీవుడ్ స్టార్స్ ధర్మేంద్ర-హేమ మాలినిల కుమార్తె. వారి తల్లిలాగే ఈషా ఆమె సోదరి భరతనాట్యంలో శిక్షణ పొందారు. కోయి మేరే దిల్ సే పూచే 2002 లో నటిగా ఆరంగేట్రం చేసింది. ఉత్తమ అరంగేట్ర నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డును గెలుచుకుంది. అనంతరం కొన్ని పేలవమైన చిత్రాల్లో నటించిన ఇషా వాణిజ్యపరంగా విజయవంతమైన ధూమ్ -కాల్- దస్ - నో ఎంట్రీ మొత్తం చిత్రాలలో కథానాయికలలో ఒకరిగా నటించింది. దీని తర్వాత కెరీర్ పరంగా సక్సెస్ లేక ఎదురుదెబ్బ తగిలింది. కొన్నేళ్ల గ్యాప్ తర్వాత లో రుద్ర: ది ఎడ్జ్ ఆఫ్ డార్క్ నెస్ అనే వెబ్ సిరీస్ లో తిరిగి నటించింది.ఇషా హేమమాలిని వారసురాలిగా మంచి నర్తకిగా అభిమానులకు సుపరిచితం. 2010లో ఇషా డియోల్ తన తల్లి సోదరితో కలిసి ప్రదర్శన ఇచ్చింది. ఈషా డియోల్ 2 నవంబర్ 1981న బొంబాయి (ప్రస్తుతం ముంబై)లో ధర్మేంద్ర (ధరమ్ సింగ్ డియోల్) - హేమమాలినిల పెద్ద కుమార్తెగా జన్మించింది.ఆమెకు అహానా అనే చెల్లెలు ఉంది. బాలీవుడ్ స్టార్లు సన్నీ డియోల్ - బాబీ డియోల్ లకు సవతి సోదరి. నటుడు అభయ్ డియోల్ కజిన్. తండ్రి పంజాబీ జాట్ కి చెందిన వారు కాగా.. తల్లి తమిళ హిందూ అయ్యంగార్ బ్రాహ్మణ కుటుంబానికి చెందినవారు. ఇషా తన తల్లి సోదరితో తమిళం మాట్లాడుతుంది. ఇషా ప్రతిభావంతమైన జాతీయ స్థాయి క్రీడాకారిణి. తన స్కూల్ ఫుట్ బాల్ జట్టుకు కెప్టెన్ గా రాణించింది. రాష్ట్ర స్థాయిలో హ్యాండ్ బాల్ లో తన కళాశాలకు ప్రాతినిధ్యం వహించింది. ఆమె జాతీయ స్థాయి ఫుట్ బాల్ క్రీడాకారిణిగా ఆడింది . 2001లో పంజాబ్ లో జరిగిన సీనియర్ నేషనల్ ఛాంపియన్ షిప్ లో మహారాష్ట్ర తరపున ఆడేందుకు ఎంపికైంది. ఆ తర్వాత ఆమె ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయంలో చేరి మీడియా ఆర్ట్స్ - కంప్యూటర్ టెక్నాలజీలో మాస్టర్స్ డిగ్రీని పొందింది. సినిమాల్లో ఆరంగేట్రం చేసినా తన తల్లి హేమమాలిని స్థాయిని అందుకోలేకపోయింది. అదే క్రమంలో 29 జూన్ 2012న ఇషా డియోల్ ముంబైలోని ఇస్కాన్ ఆలయంలో చాలా సాదాసీదాగా భరత్ తఖ్తానిని వివాహం చేసుకుంది. ఏప్రిల్ 2017 లో ఈ జంట తమ మొదటి బిడ్డను ఆశిస్తున్నట్లు ప్రకటించారు. అక్టోబర్ 2017లో ముంబైలోని హిందూజా ఆసుపత్రిలో కుమార్తెకు జన్మనిచ్చింది. కూతురికి రాధ్య అని పేరు పెట్టారు. 10 జూన్ 2019న తన రెండవ కుమార్తె మిరయాకు జన్మనిచ్చింది. చాలా కాలానికి ఇషా బాలీవుడ్ లో తిరిగి ప్రయత్నాలు ప్రారంభించింది. బాలీవుడ్ లో రాణించలేకపోయిన డ్రీమ్ గర్ల్ వారసురాలు.. ఇంకా నటనపై ఆసక్తిని కనబరుస్తోంది. ఇద్దరు కుమార్తెలకు తల్లిగా తన బాధ్యతలను నెరవేరుస్తూనే సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటించాలని నిర్ణయించుకుంది. ఇషా డియోల్ నటించిన వెబ్ సిరీస్ హంటం ఇటీవల అమెజాన్ మినీటీవీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో సునీల్ శెట్టితో కలిసి కీలక పాత్రలో నటించింది. ఇషా ఒక జర్నలిస్టుగా మర్డర్ మిస్టరీని ఛేధించే దేరింగ్ జర్నలిస్టుగా తనదైన నటనతో ఆకట్టుకుంది.

నుంచి సిరీస్

ల లో

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
శుక్రవారం 10 అక్టోబర్2025

# హాస్పిటల్ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

### ఎరవెల్లి ముత్యంరావు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని ప్రజాసంఘాల కార్యాలయంలో మంథని ప్రభుత్వ ఆసుపత్రి మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న కార్మికుల సమావేశం జరిగింది .సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ.... మంథని ప్రభుత్వ ఆసుపత్రి మరియు మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులు అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చట్టబద్ధమైన హక్కులు వీరికి అందడం లేదని అన్నారు. ఇప్పటికైనా కార్మికులు తమ సమస్యల పరిష్కారం కొరకు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నాయకులు మంథని లింగయ్య, సీఐటీయూ నాయకులు బావు రవి , ఆసుపత్రి కార్మికులు చంద్రయ్య, శ్రావణ్, అనిల్ ,భరత్, శ్రీకాంత్, రమాదేవి, స్వరూప ,లక్ష్మి, పూర్ణిమ రజిత పాల్గొన్నారు.

# అధిష్టానం ఆదేశిస్తే ప్రజా సేవలో ముందుంటా...

### మాజీ సర్పంచ్ కొత్త రమాదేవి



మంథని ( ప్రశ్న న్యూస్)కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే ప్రజా సేవలో ముందుంటాననిమంథని మండలం పుట్టపాక మాజీ సర్పంచ్ కొత్త రమాదేవి అన్నారు. అక్కేపల్లి ఎంపీటిసి మహిళా జనరల్ రిజర్వ్ కావడం తో ఈసారి ఎన్నికల్లో బరిలో నిలిచి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను 1995 నుంచి 2000 సంవత్సరం వరకు సర్పంచిగా పని చేసిన అనుభవం ఉందని, మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో 2015 ఎన్నికల్లో జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవం ఉందని తెలిపారు. అంతేగాకుండా గ్రామాభివృద్ధికి ఎంతోపాటుపడ్డానని తెలిపారు. తాను, తన కుటుంబం ఇప్పటికీ ప్రజా జీవితంలోనే ఉన్నామని అన్నారు. ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశిస్తే ఈసారి ఎంపిటీసీ గా పోటీచేసి గెలిచి ఎంపీపీ గా ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. తాను ప్రజా సేవలో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు.

# ఇలాంటి పోలీసు నిర్బంధాలు మాకు మా పార్టీకి కొత్త కాదు

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి.

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ఆర్టీసీ చార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని



డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ 'చలో బస్‌భవన్' కార్యక్రమాన్ని చెప్పటింది . ఈ నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, మాజీ మంత్రి హరీష్ రావు ను, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను,తనతోపాటు బీఆర్ఎస్ నాయకుల ఇండ్ల ముందు భారీగా పోలీసుల మోహరింపుపై, ప్రభుత్వం పైన పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పెంచిన చార్జీలకు వ్యతిరేకంగా శాంతియుతంగా బస్సు భవన్ కు వెళ్లి ఒక వినతి పత్రం ఇద్దామని పార్టీ పిలుపునిచ్చింది. చార్జీలను వెనక్కి తీసుకోవాలని కోరాలని అనుకున్నాం.10 సంవత్సరాలలో కెసిఆర్ ప్రభుత్వంలో బస్సు చార్జీలు పెంచలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 22 నెలలకి బస్సు చార్జీలు పెంచడంపై మండిపడ్డారు. ఫ్రీ బస్సు అంటూనే బస్స చార్జీలు పెంచడం సామాన్య మానవుల పై భారం పడడం అన్యాయమని అన్నారు. చలో బస్‌భవన్ కు వెళ్లనియ్యకుండా ఆపడం కోసం ఇంతమంది పోలీసులను నాయకుల ఇంటి ముందుకు పంపారని మండిపడ్డారు. ఎన్ని రకాల కుట్రలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సు చార్జీలను వెనక్కి తీసుకొనే దాకా నిరసన తెలుపుతూనే ఉంటామని,ఇలాంటి పోలీసు నిర్బంధాలు తముకు, బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని స్పష్టం చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెనక్కి తీసుకోవాలని బస్సు పవన్ కు వెళ్లి వినతి పత్రం అందజేస్తాం అంటే వెళ్లకుండా పొద్దున్నే నాయకుల ఇంటి ముందు పోలీసులు వచ్చి హౌస్ అరెస్ట్ చేయడం ఇదేనా ప్రజాపాలన అంటే గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వమే చెప్పాలన్నారు.

# హైకోర్టు స్టే ఇవ్వడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం యొక్క బీసీలను వంచించడానికి చేసే ప్రయత్నమే

### మామిళ్ళ ఆంజనేయులు మెదక్ పట్టణ బీఆర్ఎస్ కన్వీనర్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) 42 శాతం బీసీ రిజర్వేషన్ పై ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని విడుదల చేసిన జీవోను హైకోర్టు స్టే ఇవ్వడంతో ప్రభుత్వం జీవో నంబర్ 9 చట్టబద్ధత చేయడంలో ప్రభుత్వం విఫలమైంది కేవలం బీసీలను మభ్య పెట్టడానికి 42 శాతం రిజర్వేషన్ పేరుతో స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగత లాభం కోసం చేసిన రేవంత్ రెడ్డి డ్రామా అని తేలిపోయింది రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల మీద నిజంగా నిజాయితీ ఉంటే పార్లమెంటులో చట్టసభలో 9 షెడ్యూల్లో చేర్చడానికి తమ పోరాటాన్ని పార్లమెంటులో కొనసాగించాలని కేవలం తెలంగాణలో హైకోర్టులో ఈ జీవో చెల్లదని తెలిసి కూడా బీసీలను మోసం చేయడానికి ఒక అబద్ధపు జీవో 9 ను తీసుకువచ్చి గత నాలుగు నెలలుగా డ్రామాలు చేసి విఫలమైందని హైకోర్టు స్టే ప్రభుత్వ నిజస్వరూపానికి ప్రభుత్వం బీసీలకు ఇచ్చే 42 శాతం మీద వారి నిజాయితీ తేలిపోయింది అబద్ధపు జీవోలతో బీసీలను మోసం చేయకుండా చట్టబద్ధత కోసం 9 షెడ్యూల్లో చేర్చడం కోసం ప్రభుత్వం ఇప్పటికైనా వారి నిజాయితీని నిలుపుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ మెదక్ పట్టణ శాఖ హెచ్చరిస్తున్నాం

# హైకోర్టు తీర్పు కాపీ రాగానే సుప్రీంకు వెళ్లే యోచనలో రేవంత్ సర్కారు

**-స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై హైకోర్టు స్టే**

**-రిజర్వేషన్లు ఇచ్చి తీరతామని స్పష్టం చేసిన మంత్రి శ్రీహరి**

**-బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై అడ్డుకుంటున్నాయని ఆరోపణ**

**-బీసీలు నిరాశ చెందవద్దని మంత్రి భరోసా**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్-9పై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. అయితే, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరతామని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పుతో బీసీ వర్గాలు ఏమాత్రం నిరాశ చెందవద్దని, ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ అంశంపై న్యాయపరంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీహరి మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఈ చారిత్రక నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. అయితే, ప్రతిపక్షాలు దీన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. "ఈ కేసు వేసింది బీఆర్ఎస్ పార్టీనే. బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకోవాలనే దురుద్దేశంతో బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ఈ కుట్రకు పాల్పడింది" అని ఆయన విమర్శించారు. ప్రభుత్వం తరఫున హైకోర్టులో బలమైన వాదనలు వినిపించినప్పటికీ, స్టే రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం తదుపరి అనుసరించబోయే వ్యూహంపై మంత్రి శ్రీహరి స్పష్టతనిచ్చారు. హైకోర్టు జారీ చేసిన తీర్పు పూర్తి కాపీ చేతికి అందిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం, హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేయాలా లేదా ఇతర న్యాయపరమైన చర్యలు చేపట్టాలా అనే విషయంపై తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు. బీసీల సామాజిక న్యాయం కోసం ఎంతవరకైనా పోరాడతామని, ఈ రిజర్వేషన్ల అమలు తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. మరోవైపు, జీవో-9పై హైకోర్టు స్టే విధించడం రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల్లో ఆందోళనను రేకెత్తించింది. ఈ పరిణామం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఆలస్యం కావడానికి కారణమవుతుందేమోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని సామాజిక న్యాయానికి సంబంధించిన అంశంగా భావిస్తుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు మాత్రం ప్రభుత్వ నిర్ణయాన్ని మొదటి నుంచి విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం తీసుకోబోయే తదుపరి అడుగుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీసీ సంఘాలు మాత్రం ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తూ, రిజర్వేషన్ల అమలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతున్నాయి.

# అరెస్ట్ అయిన చైల్డ్ కిల్లర్

**- దగ్గు మందు కేసులో శ్రేసన్ ఫార్మా కంపెనీ యజమాని రంగనాథన్**

**-డైథిలిన్ గ్లైకాల్ ఉన్న దగ్గు మందుల వల్ల కిడ్నీ ఫెయిల్యూర్, ప్రాణాలకు హాని**

**-పలు దేశాలు దగ్గు మందులలో ఈ డైథిలిన్ గ్లైకాల్ కెమికల్ వాడకాన్ని నిషేధించాయి**

**-అయినా కూడా కొన్ని కంపెనీలు కాస్ట్ కటింగ్ కోసం ఈ కెమికల్‌ను వాడుతున్నాయి**






జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన కోల్డ్‌రిఫ్ దగ్గు మందు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది.16 మంది చిన్న పిల్లలను చంపిన దగ్గు మందు కోల్డ్‌రిఫ్ లో డైథిలిన్ గ్లైకాల్ అనే విషపూరితమైన కెమికల్ ఉన్నట్లు అధికారులు తేల్చారు. డైథిలిన్ గ్లైకాల్ మనుషులు వాడకూడదు. డైథిలిన్ గ్లైకాల్ ఉన్న మందుల్ని తీసుకోవటం వల్ల కిడ్నీ ఫెయిల్యూర్, ప్రాణాలు పోయే అవకాశం ఉంది. దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన కోల్డ్‌రిఫ్ దగ్గు మందు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కోల్డ్‌రిఫ్ దగ్గు మందు తయారు చేస్తున్న శ్రేసన్ ఫార్మా యజమాని రంగనాథన్ అరెస్టయ్యారు. మధ్య ప్రదేశ్ పోలీసులు చెన్నైలో ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. శ్రేసన్ ఫార్మా తయారు చేసిన కోల్డ్ రిఫ్ దగ్గు మందు తాగి ఒక్క మధ్య ప్రదేశ్‌లోనే 16మంది దాకా చిన్న పిల్లలు చనిపోయారన్న ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు రంగనాథన్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రాజస్థాన్ రాష్ట్రంలోనూ కోల్డ్‌రిఫ్ తాగి చాలా మంది చిన్నపిల్లలు చనిపోయారన్న ఆరోపణలు ఉన్నాయి. దగ్గు మందు తాగిన తర్వాత పిల్లలు కిడ్నీ ఇన్‌ఫెక్షన్‌కు గురైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే దేశంలోని అన్ని రాష్ట్రాలు కోల్డ్‌రిఫ్ దగ్గు మందు వినియోగాన్ని నిషేధించాయి. కోల్డ్‌రిఫ్‌ను చిన్న పిల్లల్లో జలుబు, దగ్గు నివారించడానికి వాడతారు. ఆ దగ్గు మందుపై ఆరోపణలు రావటంతో తమిళనాడు అధికారులు సాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయించారు. ఆ దగ్గు మందు ప్రమాదకరమైనదని, ఆ దగ్గు మందులో డైథిలిన్ గ్లైకాల్ అనే విషపూరితమైన ఇండస్ట్రియల్ కెమికల్ ఉందని ల్యాబ్ రిపోర్టులు వచ్చాయని అధికారులు తేల్చారు.

# రేపే ధర్మపురిలో బ్రహ్మ శ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు

**-2025 అక్టోబర్ 11 శనివారం నుండి 2025 అక్టోబర్ 12 ఆదివారం వరకు**

**-శారదా జ్ఞాన పుత్ర, ప్రవచన చక్రవర్తి,కంచి కామకోటి పీఠం తరఫున సత్కారం**

**-విజ్ఞాన్ విశ్వ విద్యాలయము వారి గౌరవ డాక్టరేట్**

**-వాచస్పతి పురస్కారం,రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం,తిరుపతి**

**-పిన్నమనేని పురస్కారం**



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లో వెలసి యున్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం వారి ఆధ్వర్యంలో,అడ్లూరి లక్ష్మణ్, సంక్షేమ శాఖ మంత్రి ఆధ్వర్యంలో, రెండు తెలుగు రాష్ట్రలలో ప్రవచన కర్తగా ఎంతో పేరు గాంచిన బ్రహ్మ శ్రీ చాగంటి కోటేశ్వరరావుచే ధర్మపురి పట్టణంలోని బ్రాహ్మణ సంఘం పక్కన శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి వారి శ్రీమటం స్థలంలో 2025 అక్టోబర్ 11 శనివారం నుండి 2025 అక్టోబర్ 12 ఆదివారం వరకు 2 రోజుల పాటు, ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రవచన కార్యక్రమంలు కలవు.కావున భక్తులు, జగిత్యాల జిల్లా, ధర్మపురి పట్టణ ప్రజలు ఇదే ఆహ్వానంగా భావించి అందరు తప్పక రాగలరని శ్రీ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు ఒక ప్రకటనలో తెలిపారు.

**చాగంటి కోటేశ్వరరావు ప్రవచనకర్త గురించి...**

చాగంటి కోటేశ్వరరావు ఒక ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త.వీరు తూర్పు గోదావరి జిల్లా కాకినాడ వాస్తవ్యులు. ఈయన తండ్రి చాగంటి సుందర శివరావు, తల్లి సుశీలమ్మ. 1959 జూలై 14వ తేదిన ఈయన జన్మించారు. కోటేశ్వరరావు సతీమణి సుబ్రహ్మణ్యేశ్వరి. వీరికి ఇద్దరు పిల్లలు. ఈయన ధారణ శక్తి, జ్ఞాపకశక్తి చెప్పుకోదగ్గవి. మానవ ధర్మం మీద ఆసక్తితో అష్టాదశ పురాణములను అధ్యయనము చేసి, తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో ప్రవచనాలను అందిస్తూ, భక్త జన మనసులను దోచుకున్నారు. ఉపన్యాస చక్రవర్తి, శారదా జ్ఞాన పుత్ర, ఇత్యాది బిరుదులను అందుకున్నారు.

**చాగంటి కోటేశ్వర రావు ప్రసంగించిన ప్రవచనాలు :**

సంపూర్ణ రామాయణం, ఇవి బాల కాండ నుండి పట్టాభి షేకం వరకు చెప్పబడ్డాయి. శివ పురాణం లోని భక్తుల కథలు, మార్కండేయ చరిత్ర, నంది కథ, జ్యోతిర్లింగ వర్ణన, లింగావిర్భావము, రమణ మహర్షి జీవితము మొదలైన అనేక విషయాలు చోటు చేసుకున్నాయి. విరాట పర్వము అనే ప్రవచనంలో భారతము లోని అజ్ఞాత వాస పర్వము వివరించబడింది. భాగవతము అనే ప్రవచనంలో భాగవతుల కథలు, కృష్ణావతారం పూర్తి కథ చోటు చేసుకుంది. భాగవత ప్రవచనాలలో ప్రథమముగా శ్రీకృష్ణ నిర్యాణం, పాండవుల మహాప్రస్థాన కథ చోటు చేసుకున్నాయి. సౌందర్య లహరి ఉపన్యాసాలు ఆదిశంకరాచార్య విరచిత సౌందర్యలహరికి వివరణ ఉంది. శిరిడీ సాయి బాబా కథ చోటు చేసుకుంది. ఇంకా రుక్మిణీ కల్యాణం, కనకధారాస్తోత్రం, గోమాత విశిష్టత, భజగోవిందం, గురుచరిత్ర, కపిల తీర్థం, శ్రీరాముని విశిష్టత, తిరుమల విశిష్టత, హనుమజ్జయంతి, హనుమద్వైభవం,సుందరకాండ, భక్తి, సామాజిక కర్తవ్యం, శంకరాచార్య జీవితం, శంకర షట్పది, సుబ్రహ్మణ్య జననం మొదలైన ప్రవచనాలు చేసారు.

**చాగంటి కోటేశ్వర రావును వరించిన పురస్కారాలు :**

**శారదా జ్ఞాన పుత్ర, ప్రవచన చక్రవర్తి,కంచి కామకోటి పీఠం తరఫున సత్కారం:**

జగద్గురు ఆది శంకరులు స్థాపించిన కంచి కామకోటి పీఠము యొక్క ప్రస్తుత పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శంకర జయేంద్ర సరస్వతీ స్వామి, ఉప పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి ఆశీఃపూర్వకంగా చాగంటి కోటేశ్వర రావును నందన నిజ బాద్రపద పౌర్ణమినాడు కంచి కామకోటి పీఠం తరఫున సత్కరించి, ప్రవచన చక్రవర్తి అనే బిరుదును ప్రదానం చేసారు.

విజ్ఞాన్ విశ్వ విద్యాలయము వారు గౌరవ డాక్టరేట్ బహుకరించారు.

వాచస్పతి పురస్కారం,రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం, తిరుపతి:

మన దేశంలోని ప్రతిష్ఠాత్మక రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం, తిరుపతి వారు విజయనామ సంవత్సర ఫాల్గుణ పంచమినాడు గౌరవ పురస్కారమైన వాచస్పతి ప్రధానం చేశారు.

**పిన్నమనేని పురస్కారం**

డాక్టర్ పిన్నమనేని అండ్ శ్రీమతి సీతాదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ పిన్నమనేని అండ్ సీతాదేవి ఫౌండేషన్ 26వ వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఈయనకు డాక్టర్ పిన్నమనేని అండ్ శ్రీమతి సీతాదేవి ఫౌండేషన్ పురస్కారం అందజేసారు

# వసుదైక కుటుంబం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఆత్మీయ సన్మాన మహోత్సవం



బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) గురుపూజోత్సవం సందర్భంగా బడంగ్ పేట్ పరిధిలోని శ్రీసాయి బాలాజీ హోమ్స్ రోడ్ నంబర్ 9 లో వసుదైక కుటుంబం ఆద్వర్యంలో ఆదివారం తేది (12-10-25) నాడు సాయంత్రం 6 గంటలకు ఉపాధ్యాయుల ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమంతో పాటు యంబిబియస్ లో ఫ్రీ సీటు పొందిన విద్యార్థుల అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీరాంశర్మ తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆహుతులకు భోజన ఏర్పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# ఆ విమానం కూలిపోవడడానికి కారణం మేమే: పుతిన్

గతేడాది అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ప్రయాణికుల విమానం కూలిపోయిన ఘటనలో తమ వైమానిక దళం పాత్ర ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్ తొలిసారి బహిరంగంగా అంగీకరించారు. ఈ దుర్ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆయన పేర్కొన్నారు. అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియెవ్‌తో బాకూలో జరిగిన సమావేశంలో పుతిన్ ఈ కీలక ప్రకటన చేశారు. ఏడాది కాలంగా ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైన ఈ ఘటనపై పుతిన్ తాజా అంగీకారం ప్రాధాన్యత సంతరించుకుంది.2024 డిసెంబర్ 25న అజర్‌బైజాన్ రాజధాని బాకూ నుంచి 67 మంది ప్రయాణికులతో చెచెన్యాలోని గ్రోజ్నీ నగరానికి బయలుదేరిన అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ విమానం రష్యా గగనతలంలో ప్రమాదానికి గురైంది. ఆ సమయంలో రష్యా వైమానిక దళం ఉక్రెయిన్‌కు చెందిన డ్రోన్‌లను లక్ష్యంగా చేసుకుని క్షిపణులను ప్రయోగించింది. ఆ క్షిపణులు పౌర విమానానికి అత్యంత సమీపంలో పేలిపోవడంతో, వాటి శకలాలు విమానాన్ని బలంగా తాకాయి. దీంతో విమానం తీవ్రంగా దెబ్బతింది. పైలట్లు అత్యవసరంగా కజకిస్థాన్‌లో ల్యాండ్ చేయడానికి ప్రయత్నించినా విఫలమై విమానం కుప్పకూలింది. ఈ ఘోర ప్రమాదంలో 38 మం అక్కడికక్కడే మరణించగా, మిగిలిన వారు తీవ్రంగా గాయపడ్డారు. అధ్యక్షుడు అలియెవ్‌తో భేటీ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ, "ఆ విమాన ప్రమాదంలో మా వైమానిక దళం ప్రమేయం ఉన్న మాట వాస్తవమే. ఇది చాలా బాధాకరమైన సంఘటన" అని

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
శుక్రవారం 10 అక్టోబర్2025

# ఓలా మరమ్మత్తులో పూర్తిగా డీలా

-వినియోగదారుల గోల..భవిష్ అగర్వాల్ ఇది ఎలా.?
-సర్వీసు చేయించాలంటే సర్వ కష్టాలు పడాల్సిందే
-వినియోదారులను ముప్పు తిప్పలు పెడుతున్న ఓలా సర్వీస్ సెంటర్లు












హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)ఓలా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు కొన్న వినియోగదారుల కథలు, వెతలు అంతా ఇంతా కాదు, ఎందుకు కొన్నామా దేవుడా అని తలలు పట్టుకుని నరకాన్ని అనుభవిస్తున్నారు. చిన్న చిన్న మరమ్మత్తులకు సైతం రోజుల తరబడి జాప్యం చేస్తున్నారని, కొన్ని మరమ్మతులకు నెలల తరబడి వేచి చూడాల్సి వస్తుందని, కంపెనీ వ్యవహరించే తీరుతో వినియోగదారులు విసిగిపోతున్నామంటున్నారు. అవకాశం ఉంటే వాహనాలు తిరిగి తీసేసుకొని మా డబ్బుల్లో కొంతైనా తిరిగి ఇవ్వండి అంటూ కొందరు, వాహనాన్ని మీరే తీసుకుని ఫైనాన్స్ క్లోజ్ చేస్తే చాలు అని మరికొందరు వినియోగదారులు తమ బాధను వెల్లబుచ్చుతున్నారు. కంపెనీని స్థాపించి, వాహనాల్లో కొత్త కొత్త మోడల్స్ తీసుకొస్తూ వాహనాల అమ్మకం పై మాత్రమే దృష్టి పెట్టి, లాభాలు గడిస్తున్న భవిష్ అగర్వాల్ వాహన లోపాలను సరి చేయడం, మరమ్మత్తుల నిర్వహణ పై మాత్రం అసలు దృష్టి పెట్టడం లేదని వినియోగదారులు విమర్శిస్తున్నారు. మొదట్లో వాహనాలని వినియోగదాలకు పరిచయం చేసే ముందు ఇంటి వద్దకే సర్వీస్ సౌలభ్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన భవిష్ అగర్వాల్ భవిష్యత్తు తాకడి ని అంచనా వేయకుండా నే విఫలమయ్యారు. మాట ప్రకారం మొదటి సంవత్సరం మాత్రమే వినియోగదారుల ఇంటి వద్ద వాహన మరమ్మతులు నిర్వహించారు. తర్వాత కాలం నుండి ఆ పద్ధతిని మానుకొని వాహనాన్ని తమ యొక్క సర్వీస్ సెంటర్ కు తీసుకురావాలని నిబంధన విధించారు. లేదా వెహికల్ బ్రేక్ డౌన్ అయిన చోటు నుండి గ్యారేజ్ కి కంపెనీ వారు తీసుకు వెళ్లాలంటే సంవత్సర ప్యాకేజీ అంటూ షరతులతో కూడిన నిబంధనలను విధించారు. అలా డబ్బులు వసూలు చేసి వినియోగదారులకు మాత్రం చుక్కల చూపిస్తున్నారు అంటూ ఆక్రోశిషిస్తున్నారు. ఆన్లైన్లో కంప్లైంట్ బుక్ చేస్తే సర్వీసస్ స్లాట్ నంబర్ ఇవ్వడానికి రోజుల సమయం తీసుకుంటున్నారని, తరువాత వెహికల్ ని గ్యారేజ్ కి తీసుకువెళ్లిన నెలల తరబడి మరమ్మతుకు సమయం తీసుకొని విసిగించుతున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాదు లాంటి మహా నగరాల్లో సైతం సర్వీస్ సెంటర్లు సరిపడా లేక ఉన్న సర్వీస్ సెంటర్ల లో విడిభాగాలు నిలువ లేవని, మెకానికుల కొరతతో, చిన్న చిన్న మరమ్మతులకు (రిపేర్లకు) వచ్చిన వందలకొద్దీ వాహనాలు నెలల తరబడి ఓలా సర్వీస్ సెంటర్లో వదిలివేసి వేచి చూడాల్సి దుస్థితి ఏర్పడింది. ఇంటి వద్దకే సర్వీస్ ఉంటుంది కదా అన్న ఆలోచనతోనే వినియోగదారులు ఎక్కువగా ఈ వాహనాలని కొనడానికి ఇష్టపడి కొన్నారు. కనీసం ఇంటి వద్ద సర్వీస్ ను తొలగించినా సర్వీస్ సెంటర్ లు అధికంగా తెరిచారా అంటే అది లేదు. హైదరాబాదు లాంటి మెట్రో నగరంలోనూ 15 కు మించి సర్వీస్ సెంటర్లు లేవు, ఉన్న సర్వీస్ సెంటర్ లలో విడిభాగాలు లేకపోవడం, మెకానికులు రిపేర్లు ఎక్కువగా చేయలేక వందల కొద్ది వాహనాలు ఓలా సర్వీస్ సెంటర్ లోనే పడి ఉంటున్నాయి. దీంతో వినియోగదారులకు మరీ విసుగు వచ్చి వాహనాన్ని కొన్నది సర్వీస్ సెంటర్ లో ఉంచడానికా, లేక మేము తిరగడానికి అంటూ గొడవలకు సైతం దిగుతున్నారు. కొన్ని కొన్ని రాష్ట్రాల లో అయితే ఓలా వెహికల్స్ తగలబెట్టిన సంఘటనలు ఉన్నాయి. ఓలా సర్వీస్ సెంటర్లలో కానీ షోరూంలలో కానీ వారి ఉద్యోగులు వినియోగదారులతో ప్రవర్తించే ప్రవర్తన కూడా సరిగా ఉండడం లేదని అంటున్నారు. వీటన్నింటి పై భవిష్యగర్వాల్ ఏమాత్రం దృష్టి సారించకుండా , తను లాభార్చనకు మాత్రమే ఆశిస్తున్నట్లుగా వెహికల్స్ ని మరిన్ని కొత్త మోడల్స్ తీసుకు వస్తూ దనార్జనతో స్వలాభం పొందుతున్నారని వినియోగదారులు నిక్కచ్చిగా చెబుతున్నారు. వినియోగదారులకు సర్వీస్ అందించే పరిస్థితి లేక, చేతకానప్పుడు సర్వీస్ సెంటర్లను థర్డ్ పార్టీ వారి కి ఇచ్చినా వినియోగదారులకు ఈ తిప్పలు ఉండవని అంటున్నారు. ఇప్పటికే భారత్ లో ఓలా డ్యామేజ్ అయిందని, ఇకనైనా సంస్థ వినియోగదారుల సమస్యల పై దృష్టి సారించాలని కోరుతున్నారు.

హయత్ నగర్ నుండి వచ్చిన సాయికుమార్ మాట్లాడుతూ వాహనం డిస్ప్లేలో సిస్టం ఇష్యూ అని చూపిస్తుందని, కస్టమర్ కేర్ లో స్లాట్ బుక్ చేస్తే 20 రోజులు పట్టిందని వాహనాన్ని గ్యారేజ్ కి తీసుకొస్తే మూడు నెలల సమయం పడుతుంది అని చెబుతున్నారనీ చెప్పారు. వాహనం కొని ఆరు నెలలు గడిచిందని, మూడు నాలుగు సార్లు రిపేర్ కు తీసుకువచ్చి విసిగిపోయానని, వాహనాన్ని ఫైనాన్స్ ఈఎంఐ పద్ధతిలో తీసుకున్నాను, డౌన్ పేమెంట్లు, ఈ ఎం ఐ లు అడగనని, వెహికల్ తిరిగి తీసుకొని ఫైనాన్స్ క్లోజ్ చేస్తే సరిపోతుందని అంటున్నారు. మడికొండ నుండి వచ్చిన పవన్ తన వాహనాన్ని మరమ్మత్తుకై కస్టమర్ కేర్ లో కంప్లైంట్ చేయగా కంప్లైంట్ రిజిస్టర్ చేసుకుని అపాయింట్మెంట్ స్లాట్ ఇవ్వడానికి 15 రోజులు పట్టిందని, తర్వాత వాహనాన్ని తీసుకొస్తే సాఫ్ట్వేర్ ప్రాబ్లం అని, దాన్ని సరి చేయడానికి రెండు నెలలు సమయం పడుతుందని చెప్పారన్నారు.

యూనివర్సిటీ నుండి వచ్చిన మనోజ్ సాయి తన వాహనం బ్రేక్ పట్టేసిందని తీసుకువస్తే బ్రేక్ లివర్ పోయిందని, స్పేర్ పార్ట్స్ లేవని నాలుగు రోజుల తర్వాత వస్తుందని వెహికల్ ఉంచుకొని పంపించారని చెప్పారు. చిన్న పార్ట్ రెగ్యులర్గా ఉపయోగపడే బ్రేక్ లివర్ కూడా లేకపోతే ఇంకా సర్వీస్ సెంటర్లు ఎందుకని వాపోతున్నారు.

# స్పందించిన జోనల్ కమిషనర్ అక్రమ నిర్మాణం సీజ్




**అక్రమ నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవు జడ్ సి రవి కిరణ్**

**జిహెచ్ఎంసి నిబంధనలు ఉల్లంఘిస్తే సహించేది లేదు ఏసీపీ పావని**

**సికింద్రాబాద్ సర్కిల్లో ప్రతి అక్రమ నిర్మాణానికి చర్యలు తప్పవు**

**సీజ్ చేసిన భవనాలలో పనులు చేస్తే క్రిమినల్ కేసులు పెడతాం**



ప్రజాప్రశ్న

సెటిల్మెంట్ కోసమేనా.?
సీజ్ చేయకుండా ఆపారు





సీతాఫలమండి(ప్రశ్న న్యూస్)సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ పరిధిలో అక్కడ మన నిర్మాణాలు చేస్తే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ రవి కిరణ్ తీవ్రంగా హెచ్చరించారు. గురువారం "ప్రజా ప్రశ్న" దినపత్రికలో "సెటిల్మెంట్ కోసమేనా సీజ్ చేయకుండా ఆపారు" అనే శీర్షికపై జోనల్ కమిషనర్ రవి కిరణ్ సీరియస్ గా స్పందించారు. అక్రమ నిర్మాణాలు ఎక్కడ కనిపించిన వెంటనే సీజ్ చేయాలని ఏసీపి లకు ఆదేశాలు జారీ చేశారు. జిహెచ్ఎంసి నియామ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదేవిధంగా బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో రోజురోజుకు జోరుగా పెరుగుతున్న అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా అక్రమ నిర్మాణాలు చేసుకుంటూ పోతే భవిష్యత్తులో పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే సీతాఫలమండి, బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో అక్రమ అపార్ట్మెంట్లు జోరుగా వెలుస్తున్నాయి. ఎస్సార్వోలు లక్షల్లో లంచాలు తీసుకొని అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. బౌద్ధ నగర్ డివిజన్ లో ఇంటి నెంబర్ 12%-11-%1149, రెండు అంతస్తులకు అనుమతి తీసుకొని 5 అంతస్తుల అక్రమ నిర్మాణంను చేశారని వచ్చిన కథనంపై అధికారులు సీజ్ చేశారు. ఈ సీజింగ్ భవనాన్ని ప్రజలు ఎవరు కొన్న నష్టపోతారని అక్రమ నిర్మాణాలను సికింద్రాబాద్ జోనల్ పరిధిలో ఎవరు కొనవద్దని పేర్కొన్నారు. సీజ్ చేసిన భవనాలలో ఎలాంటి పనులు నిర్వహించరాదని ఒకవేళ నిర్వహిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. అయితే కొన్ని భవనాలను సీజ్ చేసిన తర్వాత బిల్డర్లు లోలోపల పనులు చేసి అమ్మకాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఇటీవల సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఏసీపీ పావని కఠినంగా వ్యవహరిస్తున్నారని అయితే రాజకీయ నాయకుల, ప్రజా ప్రతినిధుల వత్తిడి అధికంగా ఉందని స్థానికులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చాలా అక్రమ అపార్ట్మెంట్లు ఇప్పటికి నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం టౌన్ ప్లానింగ్ విభాగం కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు. భవనాన్ని సీజ్ చేసిన కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్ రావు, న్యాక్ ఇంజనీర్ ప్రకాష్, చైన్ మెన్ లు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ ముగుస్తున్నను యూనిఫాం అలవెన్స్ ఏది.?

- జీఏడి. విజిలెన్స్-ఎన్ పోర్స్ మెంట్ లో హెూంగార్డులుగా పనిచేసే సిబ్బందికి అందని యూనిఫాం అలవెన్స్
- మార్చిలో అందాల్సిన అలవెన్స్ అక్టోబర్ వచ్చినను ఊసే లేదు
- సిటీలో విధులను నిర్వర్థించే వారికి అందినను విజిలెన్స్ ఎన్ పోర్స్ మెంట్ విభాగంలో పనిచేసే వారిపై నిర్లక్ష్యమెందుకు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) యూనిఫాం అంటే విశ్వాసం, నమ్మకానికి నిదర్శనం. యూనిఫాం ధరించిన హెూంగార్డ్ నమ్మదగిన వాడు, బాధ్యతాయుతమైన వాడనే నమ్మకంతో ప్రజలు సహాయం కోసం వారిని సంప్రదించే అవకాశం ఉందని పలువురు హెూంగార్డులు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో హెూంగార్డుల పరిస్థితి దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రధానంగా తాము (హెూంగార్డులు) పోలీసులకు సహాయంగా అంతర్గత భద్రతను పర్యవేక్షించడం, పౌర అల్లర్లు, మత ఘర్షణలను నియంత్రించడం, అగ్ని, వరదలు, అంటువ్యాధులు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందిస్తు పౌర రక్షణ విధులను పటిష్టంగా నిర్వహించడ వంటి కార్యక్రమాలలో భాధ్యతాయుతంగా విధులను నిర్వర్థిస్తున్నను ప్రభుత్వ పరంగా తమకు సరైన ప్రోత్సాహం అందడం లేదని వాపోయారు. ప్రజల్లో నమ్మకాన్ని కలిగించి సులభంగా గుర్తించేందుకు యూనిఫాంకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అలాంటి యూనిఫాం అలవెన్స్ నగరంలో పనిచేసే హెూంగార్డులకు అందినను జనరల్ అడ్మినిస్ట్రేషన్ విజిలెన్స్-ఎన్ పోర్స్ మెంట్ విభాగంలో పనిచేసే హెూంగార్డులకు మాత్రం యూనిఫాం అలవెన్స్ అందకపోవడంలోని అంతర్యమేందని, ప్రతి సంవత్సరం మార్చి నెలలో అందాల్సిన యూనిఫాం అలవెన్స్ అక్టోబర్ నెల ముగుస్తున్నను అందకపోవడంపై ఈ విభాగంలో పనిచేసే హెూంగార్డులు విచారం వ్యక్తం చేస్తు ఈ సంవత్సరం యూనిఫాం అలవెన్స్ రానిచో వచ్చే సంవత్సరంలో ఈ అలవెన్స్ ను తాము పూర్తిగా కోల్పోయే ప్రమాధం ఉందని ఆవేధన వ్యక్తం చేసారు. విలక్షణమైన సమయాలలో భద్రతా సిబ్బందిని త్వరగా, సులభంగా గుర్తించడానికి యూనిఫాం వీలు కల్పిస్తుంది. ఇంతటి ప్రాధాన్యత ఉన్న యూనిఫాం అలవెన్స్ ను విజిలెన్స్ – ఎన్ పోర్స్ మెంట్ విభాగంలో హెూంగార్డులుగా పనిచేసే సిబ్బందికి అందేలా ప్రభుత్వం, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తమ యూనిఫాం అలవెన్స్ విడుదలపై దృష్టి సారించాలని కోరుచున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588